## 'ఇకపై లా కోర్సులు చదవాలంటే క్రిమినల్ బ్యాగ్‌గ్రౌండ్ తనిఖీ తప్పనిసరి..'

హైదరాబాద్,: బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. న్యాయవాద వృత్తిలో పారదర్శకత, నైతిక ప్రమాణాలను పెంపొందించాలనే లక్ష్యంతో అనేక కొత్త నియంత్రణ చర్యలను తీసుకొచ్చింది. న్యాయ కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో సహా అన్ని లీగల్ ఎడ్యుకేషన్ కేంద్రాలకు వర్తిస్తాయని ప్రకటించింది. న్యాయ విద్య, ఉద్యోగాల్లో చేరే వారికి తప్పనిసరిగా క్రిమినల్ బ్యాగ్ గ్రౌండ్ చెక్ చేయాలని బీసీఐ స్పష్టం చేసింది. న్యాయవిద్య కోర్సుల్లో అభ్యర్థులకు మార్కుల మెమో, పట్టా ఇచ్చేముందు వారి పూర్వాపరాలను పరిశీలించాలని, నేరచరిత్ర ఉంటే తమ అనుమతి పొందిన తర్వాతే పట్టా ఇవ్వాలనే కఠిన నిబంధన విధించింది. ఈ మేరకు దేశంలో న్యాయవిద్య అందించే విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఆదేశాలు జారీచేసింది. లా కోర్సులు అభ్యసించే విద్యార్థులకు నేరచరిత్ర ఉండరాదని, అందుకే క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ చెక్‌సిస్టమ్ (సీబీసీఎస్)ను అమలు చేస్తున్నట్లు పేర్కొంది. మార్కుల ధ్రువపత్రాలు, డిగ్రీ పట్టాలు జారీచేసే ముందు విద్యార్థుల నేరచరిత్రను తప్పని సరిగా పరిగణనలోకి తీసుకోవాలని, ప్రస్తుత ఎఫ్ఐఆర్, నేరంపై కేసు, శిక్ష తదితర వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది. ఒకవేళ నేరచరిత్ర ఉంటే వివరాలను బీసీఐకి పంపించి, వారి నుంచి అనుమతి వచ్చాకే విద్యార్థులకు పట్టాలు అందించాలని పేర్కొంది. ఆయా నిబంధనలపై విద్యార్థులంతా హామీపత్రం కూడా సమర్పించాలంది. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వ్యక్తులు క్లీన్ క్రిమినల్ రికార్డును కలిగి ఉండేలనే లక్ష్యంతో ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు పేర్కొంది.

బీసీఐ జారీ చేసిన కీలక ఆదేశాలు ఇవే.. :- విద్యార్థుల హాజరును పర్యవేక్షించేందుకు ప్రతి లా కాలేజీ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలి. తరగతి గదులు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. లీగల్ ఎడ్యుకేషన్-2008 నిబంధనల ప్రకారం.. ఎల్ఎల్‌బీలో చేరేముందు విద్యార్థులు తప్పనిసరిగా ఇతర రెగ్యులర్ కోర్సులు చదవడం లేదని హామీపత్రం ఇవ్వాలి. ఈ నిబంధన ప్రకారం ఏకకాలంలో మరొక డిగ్రీని అభ్యసించడం నేరం. అంతేకాకుండా విద్యార్థులు అభ్యసిస్తున్న ఎల్ఎల్‌బి కోర్సుపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించడానికి దోహదపడుతుంది. ఒకవేళ ఎవరైనా ఏక కాలంలో మరో కోర్సు చదువుతున్నట్లు తేలితే వారి డిగ్రీ రద్దు అవుతుంది. తమ యాజమాన్యాల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం (ఎన్‌వోసీ) ఇస్తే మినహా.. ఎల్ఎల్‌బీ విద్యార్థులు తాము ప్రస్తుతం ఉద్యోగం చేయడం లేదని వెల్లడించాలి. అలాగే ఎల్ఎల్‌బీ విద్యార్థులు తమ ఉద్యోగ స్థితిని కూడా తెలియజేయాలి. %బూదీ% ప్రోగ్రామ్‌లో ఎటువంటి హోదాలో ఉద్యోగం చేయకూడదు.

## తిరుమల లడ్డూ వివాదం వేళ ప్రయాగ్ రాజ్‌లోని ఆలయాలు అనూహ్య నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఈ వ్యవహారం నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న ఆలయాల పాలకులు కీలకమైన ప్రకటన చేశారు. ప్రసాదంగా స్వీట్లు, ప్రాసెస్ చేసిన ఇతర ఆహార పదార్థాలను భక్తులు తీసుకురావొద్దంటూ నిషేధం విధించారు. స్వీట్లకు బదులుగా కొబ్బరికాయలు, పండ్లు సమర్పించాలని సూచించారు. ఈ ఆంక్షలు విధించిన ఆలయాల జాబితాలో ఆలోప్ శంకరీ దేవి, బడే హనుమాన్, మంకమేశ్వర్‌తో పాటు నగరంలోని అనేక ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి.

పూజారులు ఏమన్నారంటే..

భక్తులు స్వీట్లు సమర్పించకుండా విధించిన నిషేధంపై ప్రయాగ్‌రాజ్‌లోని ప్రఖ్యాత లలితా దేవి ఆలయ ప్రధాన అర్చకుడు శివ్ మురత్ మిశ్రా మాట్లాడారు. మంగళవారం జరిగిన ఆలయ నిర్వాహకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆలయంలో కొలువై ఉన్న అమ్మవారికి స్వీట్లను ప్రసాదంగా ఇవ్వకూడదని నిర్ణయించామని, అయితే భక్తులు కొబ్బరికాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, యాలకులు వంటి వాటిని సమర్పించవచ్చునని సూచించారు. ఇక భక్తులకు స్వచ్ఛమైన స్వీట్లు అందుబాటులో ఉండేలా ఆలయ ప్రాంగణంలో దుకాణాలను తెరిచే యోచన చేస్తున్నట్టు వివరించారు. తిరుపతి వివాదం నేపథ్యంలో మంకమేశ్వరాలయానికి బయట నుంచి భక్తులు తీసుకొచ్చే మిఠాయి ప్రసాదాలపై నిషేధం విధించాలని నిర్ణయించినట్టు ఆలోప్ శాంకరీ దేవి ఆలయ ప్రధాన పోషకుడు, శ్రీ పంచాయతీ అఖారా మహానిర్వాణి కార్యదర్శి యమునా పురి మహారాజ్ తెలిపారు. ఇక ఆలయంలో వెలుపల దుకాణాల్లో లభించే లడ్డూను పరీక్షించాలంటూ జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖ రాసినట్టు వివరించారు.

## అమెరికాలో ఆలయ గోడలపై విద్వేష రాతలు

మొదటి పేజి తరువాయి

ఈ ఘటన చోటుచేసుకుంది. ఆలయ గోడలను పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులు.. హిందువులంతా వెనక్కి వెళ్లిపోవాలంటూ గోడపై పెయింట్ తో రాశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ లు టెర్రరిస్టులని, మోదీ హిట్లర్ అని గోడలపై రాశారు. ఈ ఘటనతో శాక్రిమెంటోలోని హిందువులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. హిందూ విద్వేష రాతలపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాక్రిమెంటో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశోధన చేపట్టారు. ఆలయ సిబ్బంది ఫిర్యాదుతో కేసు దర్యాప్తు ప్రారంభించారు. గడిచిన పది రోజులలో ఈ తరహా ఘటన చోటుచేసుకోవడం ఇది రెండవ సారి కావడం గమనార్హం. ఇటీవల న్యూయార్క్ లోని స్వామినారాయణ్ మందిర్ వద్ద కూడా దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారు. కాగా, ఈ విద్వేష రాతలకు సంబంధించిన ఫొటోలను స్వామి నారాయణ్ మందిర్ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ.. మహంత్ స్వామి మహారాజ్ బోధనలు గుర్తుచేసుకుంటూ విద్వేషాన్ని తరిమికొట్టేందుకు, ఐకమత్యాన్ని చాటిచెప్పేందుకు మరింత నిబద్ధతతో ప్రచారం సాగిస్తామని తెలిపింది. ఈ ఘటనను మందిర్ కమ్యూనిటీ మొత్తం తీవ్రంగా ఖండించినట్లు పేర్కొంది. మరోవైపు, ఈ ఘటనపై భారత సంతతికి చెందిన చట్ట సభ్యుడు అమి బెరా స్పందించారు. విద్వేష రాతలను ఆయన ఖండించారు. శాక్రిమెంటో కౌంటీలో జాతి, మతం సహా ఎలాంటి విద్వేషాలకు తావులేదని తేల్చిచెప్పారు. మతం ఏదైనా మన కమ్యూనిటీలో అభద్రతాభావానికి చోటులేదని, అందరూ గౌరవంగా, సెక్యూర్డ్ గా ఉండేలా మనమంతా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు.

### బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైళ్లు వాడితే..

## ఆ దేశాలపై అణుదాడి చేస్తాం..

మొదటి పేజి తరువాయి

ఒకవేళ అణ్వాయుధ రహిత దేశం నుంచి తమపై దాడి జరిగితే, ఆ దాడికి అణ్వాయుధ దేశం మద్దతు ఇస్తే, దాన్ని సంయుక్త దాడిగా పరిగణిస్తామని, ఆ సందర్భంలో తాము అణ్వాయుధాన్ని వాడనున్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశమని, ఒకవేళ ఆ దేశం కనుక అణు దాడిలో పాల్గొంటే, దానిపై న్యూక్లియర్ వెపన్ ప్రయోగించే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. పశ్చిమ దేశాలు అందిస్తున్న లాంగ్ రేంజ్ మిస్సైళ్లను ఒకవేళ ఉక్రెయిన్ వాడితే, అప్పుడు ఆ దేశంపై అణు బాంబుతో దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. బుధవారం నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్ ఉన్నతాధికారులతో చర్చించిన ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఒకవేళ రష్యాపై భారీ స్థాయిలో మిస్సైల్ లేదా వైమానిక దాడి జరిగితే, దాని గురించి సమగ్రమైన సమాచారం అందితే, అప్పుడు అణ్వాయుధాన్ని వాడుతామని అన్నారు. రష్యాతో పాటు మిత్రదేశమైన బెలారస్‌పై కూడా దాడి జరిగితే తిప్పికొడుతామన్నారు. శత్రు దేశాలు ఒకవేళ బాలిస్టిక్ లేదా క్రూయిజ్ మిస్సైళ్ల, లేదా వ్యూహాత్మక వైమానిక దాడి, డ్రోన్లను వినియోగించినా.. ఆ దేశాలపై అణ్వాయుధాలతో అటాక్ చేయనున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే తాము ప్రకటించిన కొత్త అణు సిద్ధాంతం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయాన్ని మాత్రం పుతిన్ స్పష్టం చేయలేదు.

## జగన్ క్రిస్టియన్.. తిరుమలలో డిక్లరేషన్ పై సంగతకం చేయాల్సిందే: రఘురామకృష్ణరాజు

మొదటి పేజి తరువాయి

తిరుమలకు చేరుకుని... 29న శ్రీవారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో జగన్ ను ఉద్దేశించి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ క్రిస్టియన్ అనే విషయం అందరికీ తెలిసిందేనని రఘురాజు అన్నారు. అన్య మతస్తులు ఎవరు తిరుమలకు వెళ్లినా రూల్స్ పాటించాల్సిందేనని చెప్పారు. హిందూమతం పట్ల, స్వామివారి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. తిరుమల లడ్డూను వాసన చూసి వదిలేయకుండా నిండు విశ్వాసంతో లడ్డూను తినాలని చెప్పారు. తప్పు చేసిన జగన్ ను పాప పరిహారం చేసుకోవడానికి వేంకటేశ్వరస్వామి తిరుమలకు పిలిచినందుకు సంతోషంగా ఉందని రఘురాజు అన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత స్వామివారి లడ్డూని స్వచ్ఛమైన నేతితో అద్భుతంగా చేయిస్తున్నారని కొనియడారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఎలాంటి దోషాలు జరగకుండా హిందూ మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

## మీడియా ప్రతినిధులపై కర్ణాటక సీఎం అసహనం

మొదటి పేజి తరువాయి

మీడియా ప్రతినిధుల మైక్‌ను పక్కకు తోసేశారు. అవసరమైతే తాను మీడియాను పిలిచి మాట్లాడుతానని తెలిపారు. కర్ణాటకలో మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) స్కాంలో సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన ముడా స్కాంలో సిద్ధరామయ్యను విచారించడానికి గవర్నర్ అనుమతి ఇచ్చారు. దీనిపై ఆయన హైకోర్టుకు వెళ్లగా, గవర్నర్ అనుమతి ఇవ్వడం చట్టబద్ధమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తర్వాత కర్ణాటక లోకాయుక్త అధికారి ఆధ్వర్యంలో దర్యాప్తునకు ప్రత్యేక న్యాయస్థానం అనుమతించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సిద్ధరామయ్య తన సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ, జేడీఎస్ డిమాండ్ చేస్తున్నాయి. ప్రతిపక్షాల డిమాండ్‌పై స్పందించాలని మీడియా ప్రతినిధులు అడగగా... సిద్ధరామయ్య సహనం కోల్పోయారు.

రాజీనామా చేసేది లేదు : - తాను రాజీనామా చేసే ప్రసక్తి లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. గతంలో మాజీ సీఎం కుమారస్వామిపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేయలేదన్నారు. "నేను రాజీనామా చేయను... ఎందుకు రాజీనామా చేయాలి?" అని ప్రశ్నించారు. మొదట కుమారస్వామిని రాజీనామా చేయనీయండన్నారు.

# పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు

మొదటి పేజి తరువాయి



అలా ఎందుకు జరుగుతోంది అన్నదే ఇక్కడ చర్చ. ఉదాహరణకు తీసుకుంటే తిరుపతి లడ్డూ అపవిత్రం అయింది అని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. అది ఇపుడు విమర్శల పాలు అవుతోంది. పవన్ కి దీక్షలు చేసే స్వేచ్ఛ లేదా అంటే లేకేమి ఆయన బ్రహ్మాండంగా చేయవచ్చు అన్న సమాధానమూ వస్తుంది. అయితే పవన్ ఇపుడు ఉన్న పరిస్థితి ఆయన ఉన్న పొజిషన్ చూసిన వారు మాత్రం దానిని తప్పు పడుతున్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ ముందు ఏదైనా సమస్య వస్తే ఆయన దానిని అధికారిక స్థాయిలో పరిష్కరించగలిగే స్థితిలో ఉన్నారు. అధికార మంత్ర దండం ఆయన చేతిలో ఉంది. చట్టం ఆయన దగ్గర ఉంది. మరి ఇన్ని ఉంచుకుని ఆయన సామాన్యుల మాదిరిగా ఇంకా చెప్పాలీ అంటే విపక్ష పాత్రలోకి వెళ్ళి ఎందుకు ఆందోళన బాటలు పడుతున్నారు అన్నదే ప్రశ్న. ప్రాయశ్చిత్త దీక్ష సాధారణంగా ఎవరు చేసుకుంటారు అంటే తప్పు చేసిన వారు. మరి పవన్ ఏ తప్పు చేశారని ఈ దీక్ష అంటే జవాబు లేదు. ఆయన అధికారంలో ఉండగా తప్పు జరిగితే శాఖాపరమైన విచారణ జరిపించి దానికి సరైన పరిష్కారం కనుగొనాలి. అదే రాజధర్మం. అదే ప్రజలు కూడా ఆశించేది. ఇక ఆయన అధికారంలో లేని టైం లో గత ప్రభుత్వం లో తప్పులు జరిగాయి అంటే ఆ విషయంలోనూ ఒక సమగ్రమైన విచారణ జరిపించాలి. బాధ్యులను వెతికి పట్టుకోవాలి. ఒక వేళ ప్రాయశ్చిత్తం అంటూ చేస్తే ఆ తప్పులు చేసిన వారే చేయాలి. మరి పవన్ ఎందుకు ఈ దీక్షలు చేస్తున్నారు అన్నదే అర్థం కావడం లేదు అని అంటున్నారు. పైగా ఆయన రాజ్యాంగ పదవిలో ఉన్నారు అంటే సర్వ మతాలు సమానం అని చాటి చెప్పే పొజిషన్ లో ఉన్నారు అని చెప్పాలి. ఆయన ముందు ఏ మతం సమస్య అయినా ఏ వర్గం సమస్య అయినా వచ్చినా దానికి ఒకే విధంగా రాజ్యాంగంలో సూచించిన మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలా కాకుండా ఆయన ప్రాయశ్చిత్తం దీక్షలు అంటూ చేయడం అంటే అది ఒక విధంగా పలాయనవాదం కాదా అన్న చర్చ కూడా లేవనెత్తుతున్నారు. అన్నింటికీ మించి పవన్ తాను అధికారంలో ఉన్నాను అన్న దాన్ని విస్మరిస్తున్నారా అన్న చర్చ కూడా వస్తోంది. అందుకే పవన్ దీక్షా దక్షత్లా మీద ఇపుడు ప్రశ్నలు సందేహాలు వ్యక్తం చేసేవారు బాగా అధికం అవుతున్నారు. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. అధికారంలో ఉన్న వారు ఆరోపణలు చేయకూడదు, అనుమానాలు అంతకంటే వ్యక్తం చేయకూడదు, వారు ఫుల్ పవర్స్ కలిగి ఉన్నారు కాబట్టి అలా వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో వారు పరిష్కరించగలిగి ఉండాలి. కానీ అపోవడం లా జరగకవల్లనే ఇపుడు ఈ రకమైన చర్చ సాగుతోంది. రాష్ట్రంలో చూస్తే లడ్డూ ప్రసాదాలలో కల్తీ విషయంజరిగింది అన్నది ఒక ఆరోపణ. దానిని చేసిన వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు. దాని మీద బిగ్గరగా మాట్లాడుతున్న వారు ఉప ముఖ్యమంత్రి సహా కీలక నేతలు. అయితే అధికారంలో ఉన్న వారు ఆరోపణల నిగ్గు తేల్చాలి కానీ విమర్శలు ప్రతి విమర్శలతో రాజకీయం చేయడమేంటి అన్నదే ఇపుడు హాట్ డిబేట్ గా ఉంది. ఏది ఏమైనా పవన్ వ్యక్తిగత స్థాయిలో దీక్షలు చేసుకోవచ్చు కానీ ఆయన డిప్యూటీ సీఎం గా కూడా రాజ్యాంగం ప్రసాదించిన తన హక్కులను బాధ్యతలను పూర్తి స్థాయిలో డిశ్చార్జి చేస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అంటున్నారు.

# 3 పార్టీల పోటాపోటీ.. 40 మంది ఎమ్మెల్యేలు.. తెలంగాణలో మరో ఎన్నిక..

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ పార్టీకి సిటింగ్ స్థానం కావడం.మూడు పార్టీలకూ ప్రతిష్ఠాత్మకం తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడూ గట్టిగా తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నిక ఆసక్తి రేపుతోంది. కానీ, ఇదేమీ లోక్ సభ, శాసన సభ ఎన్నిక కాదు.. చట్టసభ అయిన శాసన మండలి స్థానం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక. దీని టికెట్ కోసం పార్టీల్లోనే నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇదంతా కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ గురించి. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 40 అసెంబ్లీ సీట్లున్నాయి. కరీంనగర్ ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్ సిటింగ్ స్థానం. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడిపోకూడదని భావిస్తోంది. ఇక బీఆర్ఎస్ కు ఉత్తర తెలంగాణ ఆయువుపట్టు. అలాంటిచోట ఎమ్మెల్సీ కూడా ఓడితే పెద్ద దెబ్బనే. గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టభద్రుల్లో వ్యతిరేకత ఉందని ప్రచారం చేయొచ్చు. మరోవైపు బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహించేది కరీంనగర్ నుంచే. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ లలో ఆ పార్టీ ఎంపీలే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై యువతలో మంచి అభిప్రాయం ఉందని చాటేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలో గెలవడం చాలా కీలకం. నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ కూడా రాలేదు. కానీ, ఇప్పటినుంచే ప్రచారం మొదలైంది. తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలంటూ గ్రాడ్యుయేట్లను కోరుతున్నారు వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్టీ నుంచి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతకాలం పార్టీలను అంటీముట్టనట్లుగా ఉన్న నాయకులు కూడా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పార్టీలతో సంబంధం లేనివారూ రంగంలోకి దిగనుండడంతో ఎమ్మెల్సీ ఎన్నిక పార్టీలు-సామాన్యులు అన్నట్లుగా మారింది. కాంగ్రెస్‌లో పెరిగిన పోటీ ఇది కాంగ్రెస్ సీటు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెలుచుకున్న సీటును అధికారంలోకి వచ్చాక చేజార్చుకుంటే రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుంది. ఇక తమ కంచుకోటలో తిరిగి సత్తా చాటాలని బీఆర్ఎస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఓసారి స్వామిగౌడ్ గెలవగా, 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజయం సాధించారు. జీవన్ రెడ్డితో పాటు ఇప్పుడు వెలిచాల రాజేందర్ రావు, మేనేని రోహితరావు, ప్రణవ్ బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నరేందర్ రెడ్డి సొంతంగా అయినా పోటీకి సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకుడికి కాంగ్రెస్ టికెట్ నిరాకరిస్తుందా? మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ఆయనను ఎంపీగానూ పోటీకి నిలిపింది. జీవన్ రెడ్డి పోటీ చేస్తారా లేదా అన్నది కూడా ఆసక్తికరమే. బీఆర్ఎస్ నుంచి యాదగిరి శేఖర్ రావు గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కూడా పోటీలో ఉన్నారు. 4 ఎంపీలు.. ఒక ఎమ్మెల్సీ.. నాలుగు ఉమ్మడి జిల్లా కేంద్రాల ఎంపీలూ బీజేపీ వారే. అందుకని ఆ పార్టీ నుంచి పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. పొలసాని సుగుణాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాణి రుద్రమ, జగిత్యాల జిల్లా నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఎన్ రావు కూడా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల కాక పెరిగేనాటికి

# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం... అక్కడకు రండి: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

తమకు ఓటు వేసి గెలిపించినందుకు హైదరాబాద్ ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అక్కడకు రాలేని పరిస్థితుల్లో హైదరాబాద్‌లో దాదాపు అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ కార్పోరేటర్లే ఉన్నారని, వారి వద్దకు వెళ్లవచ్చన్నారు. న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తామని తెలిపారు. పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న దుకాణాలు నడుపుకునే వారు చాలా చిన్న చిన్న వాళ్లేనని అన్నారు. ఆక్రమణల తొలగింపు మంచిదే కానీ... ప్రత్యేకంగా వెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసి వారిని అక్కడి నుంచి పంపించాలని సూచించారు. కోటీశ్వరుల ఆక్రమణలు కూల్చివేస్తే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని... కానీ సామాన్యులు ఇబ్బంది పడతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ శాఖ ఏం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. కొంతమంది నివాసాలు రిజిస్ట్రేషన్ అయిన మూడు రోజులకే కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. అందుకే అన్యాయం జరుగుతున్న వారికి అండగా ఉండాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. తాము పేదల వద్దకు వెళ్లి... బుల్డోజర్లను అడ్డుకుంటామన్నారు. తాము ఆక్రమణలను ప్రోత్సహించడం లేదని, కానీ మానవీయ కోణంలో ఆలోచించాలని సూచిస్తున్నామన్నారు. అయినా, ఆక్రమణలు అన్నీ కాంగ్రెస్ వారివే ఉంటాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు న్యాయం చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఆక్రమణలన్నింటినీ కూలగొట్టాలని ప్రభుత్వం భావిస్తే జీహెచ్ఎంసీ కార్యాలయం నాలా మీదనే ఉందని గుర్తించాలన్నారు. మంత్రులు ఇళ్లు, ఫామ్ హౌస్‌లు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని ఆరోపించారు.

### కుదురుపాకలో స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నానని కేటీఆర్ ట్వీట్

పెద్దపల్లి జిల్లాలోని కుదురుపాకలో కేటీఆర్ ఈ రోజు స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తన గ్రాండ్ పేరెంట్స్ జె.కేశవరావు, లక్ష్మీల జ్ఞాపకార్థం ఈ స్కూల్ భవంతిని నిర్మించినట్లు తెలిపారు.

## పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీ నిర్వహించిన 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించి ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఏఈఈలకు గురువారం మాదాపూర్ న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్) లో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, కొందరు పాలకులు, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారిందన్నారు. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నాని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూశామన్న మంత్రి దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉందని, మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ట్రిపుల్ ఆర్ తో పాటు, టిమ్స్ హాస్పిటల్ భవనాలు, జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో మీరు నిర్మించేది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదని, అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని సూచించారు. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదని, రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యజ్ఞంగా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము.. :- గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసిందని, గత ప్రభుత్వం 10 మండలానికో ఇంజనీర్ కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొస్తే మేం రిక్రూట్మెంట్లు పూర్తి చేసి ఆర్ అండ్ బీని పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం 5 రోజులపాటు సాగుతుందని, కొత్త ఇంజనీర్లను అద్భుతంగా తీర్చిదిద్ది ఫీల్డ్ కు పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...

మొదటి పేజి తరువాయి

చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఎంపికైన లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలను గ్రామ, వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఇందుకు సంబంధించి విధివిధానాలు ఒకటి రెండు రోజుల్లో రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైనవారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇక ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే, ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందన్నారు సీఎం. ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం అధికారులను దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సీఎం ఆదేశించారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే,ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అదేశించారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదన్నారు. వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా, వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.

# కొత్త మద్యం షాపులు వారికే, మార్గదర్శకాలు - ఫీజు ఖరారు..!!

ఎక్సైజ్ శాఖ తుది కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది.

కల్లుగీత వృత్తి కులాల జనాభా ఏయే జిల్లాల్లో ఏ మేరకు ఉన్నారనే అంశంపై ఆరా తీస్తున్నారు. లైసెన్సు ఫీజు పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు.

నోటిఫికేషన్ :- ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 340 షాపులు కల్లుగీత వృత్తి దారులకు కేటాయించనున్నారు. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది. కల్లుగీత వృత్తి కులాల జనాభా ప్రాతిపదికనే మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ రిజర్వు చేయనుంది. నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రెండేళ్ల పరిమితి :- ఈ నూతన విదానం రెండేళ్ల కాలపరిమితి ఉండేలా నిర్ణయించారు. దీని ద్వారా రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మధ్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. ఇతర రాష్ట్రాల్లో చీప్ లిక్కర్ ధరలను పరిశీలించిన ప్రభుత్వం..ఏపీలో క్వార్టర్ రూ.99గా ఉండాలని నిర్ణయించింది. గత ప్రభుత్వంలో కొత్తగా పుట్టుకొచ్చిన బ్రాండ్లను తొలగించి, వాటి స్థానంలో గతంలో ఉన్న పాపులర్ బ్రాండ్లను ప్రవేశపెట్టనుంది. సాధారణ లిక్కర్ షాపులతో పాటు కేవలం ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

ఫీజులపై నిర్ణయం :- రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి అనుమతివ్వనుంది. లైసెన్సీలు వారి షాపుల పక్కన వాక్ ఇన్ స్టోర్‌లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీనికోసం లైసెన్సీలు అదనంగా రూ.5 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలి. డ్రాట్ బీరు తయారు చేసి, విక్రయించే మైక్రో బ్రూవరీలకు మళ్లీ అనుమతివ్వనున్నారు. మైక్రో బ్రూవరీల్లో అప్పటికప్పుడు బీరును తయారుచేసి విక్రయిస్తారు. మైక్రో బ్రూవరీ ఏర్పాటు చేసుకునే

# నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయిని అధిరోహించేలా హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని వసతులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ముప్కాల్ మండలం పోచంపాడ్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులతో కలిసి గురుకులంలోనే రాత్రి బస చేశారు. ఆదివారం వేకువజామున విద్యార్థుల రోల్-కాల్ ను పరిశీలించారు. విద్యార్థుల కోసం తెచ్చిన పాల నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు. శారీరక దృఢత్వం, ఆరోగ్య పరిరక్షణ కోసం జాగింగ్, వామప్ చేపించిన తీరును పరిశీలించారు. ఖోఖో ఆడేందుకు సిద్ధమైన విద్యార్థులను కలెక్టర్ పరిచయం చేసుకుని, వారి ఆటను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులకు పలు సదుపాయాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి వాటిని సమకూర్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. పేద విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నందున విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికారాన్ని అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో కలెక్టర్ రాత్రి బస



నిజామాబాద్, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) :నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం పోచంపాడ్ లోని ప్రభుత్వ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం రాత్రి బస చేశారు. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల స్టడీ అవర్స్ కొనసా గుతుండడాన్ని గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ కె.సురేందర్ ను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ భేటీ అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించారు. అన్ని తరగతి గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి పాఠశాలలోనే కలెక్టర్ నిద్రించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ ఉన్నారు.

# లోటుపాట్లను సరిచేసుకుంటూ ముందుకెళ్తాం: సీపీ రాజశేఖరబాబు.

నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ గతేడాఇ ప్రింట్ మీడియాలో ప్రచురితమైన కథనాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గత ఉత్సవాలలో ఎక్కడైతే లోటుపాట్లు జరుగుతున్నాయి అనేది మీడియా ప్రతినిధులు కథనాల ద్వారా తెలియచేశారో అటువంటివి పునరావృతం కాకుండా చూసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య అధికంగా ఉండవచ్చునన్న అంచనాల నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. అయితే భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వాస్తవ సమాచారాన్ని భక్తులకు అందించి దసరా ఉత్సవాల విజయవంతంలో సహకరించాలని మీడియా ప్రతినిధులకు పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అనవసర గందరగోళం తలెత్తకుండా ఉండేందుకు ఈ ఏడాది యూనిఫామ్ తో పోలీస్ అధికారులు, సిబ్బంది అమ్మవారి దర్శనానికి అనుమతించడం లేదని ఆయన తెలిపారు. మూలా నక్షత్రం రోజున మీడియా ప్రతినిధులకు ఇబ్బంది కలగకుండా మీడియా ప్రతినిధుల ద్విచక్ర వాహనాలను మోడల్ గెస్ట్ హౌస్ వరకు అనుమతించేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు రాజీవ్ గాంధీ పార్క్, భవానీపురం ఫ్లై ఓవర్ వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నామన్నారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి దసరా ఉత్సవాలను విజయవంతం చేసి రానున్న ఏడాదికి స్ఫూర్తిదాయకంగా నిలిచేలా కృషిచేద్దామని ఆయన కోరారు. సమావేశంలో డీసీపీలు ఏబీటీఎస్ ఉదయరాణి, ఎం.కృష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుంది

-రాష్ట్రాభివద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సౌమ్య శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని చెరువుకొమ్ముపాలెం, కొత్త బెల్లంకొండ వారి పాలెం, పెద్దవరం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద రూ. 35 లక్షల రూపాయల సీసీ రోడ్లు మరియు డ్రైన్స్ పనులకు శంకుస్థాపన చేశారు. క్రక్స్ బయోటెక్ కంపెనీ వారి సహకారంతో కొత్త బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో మంచినీటి వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిర్మాణానికి ముందుకొచ్చిన క్రక్స్ యాజమాన్యం వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. చెరువుకొమ్ముపాలెం గ్రామంలో వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన గ్రామ ఎంపీటీసీ చిలకమ్మ నాగుల్ నాయక్ కొండా నాయక్ వెంకటరమణ నాయక్ సైదా లను పార్టీ కండువా కప్పి ఎంజాయ్ కూటమి నేతలతో కలిసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శాసనసభ్యులు తంగిరాల సౌమ్య.

# నష్టపోయిన బాధిత రైతులందరినీ ఆదుకుంటాం

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ఇటీవల అకాల వరదలు, బుడమేరు ఉధృతి ధాటికి నష్టపోయిన బాధిత రైతులందరినీ ఆదుకుంటామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు హామీ ఇచ్చారు. జి.కొండూరు మండలం కవులూరు గ్రామంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదివారం పర్యటించారు. వరద బాధిత రైతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. పంట నష్టం అంచనాల్లో కవులూరుకు అన్యాయం జరిగిందనే రైతుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ప్రత్యేక దృష్టించారు. కవులూరులో ఆర్.బి.కె వద్ద రైతులతో ఆయన మాట్లాడుతూ పట్టనష్టం అంచనాలను పారదర్శకంగా రూపొందిస్తామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అర్హులైన బాధిత రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు తెలియజేసినట్లు పేర్కొన్నారు. బాధిత రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మరో మారు పంట నష్టం అంచనా వేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట

-దసరా ఉత్సవాల విజయవంతానికి మీడియా సహకారం అవసరం.

-అధికారులు, మీడియా సమన్వయంతో భక్తులకు మెరుగైన సేవలు అందిద్దాం.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.





ఎన్టీఆర్ జిల్లా, విజయవాడసెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) :దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు మెరుగైన సేవలందించి త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించి ఉత్సవాలు విజయవంతం చేయడంలో మీడియా సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు మీడియా ప్రతినిధుల సలహాలు సూచనలు స్వీకరించేందుకు ఆదివారం కలెక్టర్ సృజన, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు.. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమిశాలి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు తదితరులతో కలిసి పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పోలీస్, దేవాదాయ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో మీడియా ప్రతినిధుల సలహాలు, సూచనలు అవసరమన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకొని ఈ ఏడాది ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే దసరా ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దసరా ఉత్సవాల నిర్వహణపై పలు సూచనలు సలహాలు అందజేశారు. మీడియా ప్రతినిధుల సూచనలపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సామాన్య భక్తులకు సంతృప్తికరంగా ఉండేలా అమ్మవారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూలైన్లు, స్నాన ఘట్టాలు, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు నిరంతరం తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అమ్మవారి దర్శనం త్వరితగతిన జరిపించడంపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. భక్తుల దాహార్తిని తీర్చడానికి 27 ప్రాంతాలలో తాగునీటి బాటిల్స్ సరఫరా చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం లగేజీ, చెప్పులు భద్రపరుచుకునేందుకు 30 క్లాక్ రూములను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసే వీఐపీ, వీవీఐపీలు, ప్రజాప్రతినిధులు కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి దర్శనం కల్పించి సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమ్మవారి ఉత్సవాల నిర్వహణపై ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారాన్ని అందించడంలో మీడియా పాత్ర కీలకమన్నారు. మీడియా ప్రతినిధులకు అవసరమైన ప్రత్యేక డ్యూటీ పాసులను జారీ జారీచేయనున్నామని తెలిపారు. ఎప్పటిలాగే కొండపైన రాజగోపురం సమీపంలో మీడియా సెంటర్ను ఏర్పాటు చేసి, మీడియా ప్రతినిధుల కోసం కంప్యూటర్లు, ఇంటర్నెట్ వైఫై వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులకు ఎదురయ్యే ఇబ్బందులను సత్వరం పరిష్కరించేలా పోలీస్, దేవాదాయ శాఖ అధికారుల సమన్వయానికి సమాచార శాఖ అధికారులను లైజనింగ్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గం. నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రాత్రి 9 గంటల వరకు, రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు ఇలా.. మూడు షిఫ్టో సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది విధుల్లో ఉండేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు.

# వరద బాధితుల కన్నీటికి ఆక్రమణదారుల అత్యాశ కారణం కాదా ?

పిడికెడు మంది విద్రోహానికి గంపెడు లోకం బలి కావలసిందేనా ?

నదులు జలాశయాల ప్రవాహాలను అడ్డుకుంటే లక్షలాది ప్రజలు గల్లంతు కావాల్సిందేనా?

విపత్తు సహాయం కాదు శాశ్వత విముక్తి ప్రణాళికలు రచించాలి.

వడ్డేపల్లి మల్లేశం





కరీంనగర్, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : అల్పపీడనం ప్రభావం వర్షాలతో వచ్చే వరదలకు ముంపుకు గురై సర్వం కోల్పోయి కష్టాలు పడుతున్న లక్షలాది ప్రజల కన్నీటి వరదకు కారకులు ఎవరని ప్రశ్నించుకోవడం ప్రభుత్వాలకు ప్రజలకు చాలా అవసరమైన విషయం. ముఖ్యంగా ముంపు ప్రాంతాలు, లంక గ్రామాలు వాగులు, వంకలు, సెలయేర్లు , భారీ నదుల ప్రవాహంతో అతలా కుతలం కావడమే కాదు తినడానికి తిండి లేక, తాగడానికి నీళ్ల లేక , పిల్లలకు పాలు లేక, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో మిగిల్చిన విషాదం విలయం విచ్చలవిడి విపత్తు అంతా కాదు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు రాత్రి,పగలు పనిచేసినా ముంచెత్తిన భారీ వరదల తాకిడి జన జీవితాన్ని చిందరవందర చేసిన తీరు కడు విషాదకరం. ఇదే సందర్భములో ప్రతిపక్షాలు పాలకపక్షాల పైన విమర్శలు చేయడం పరిపాటి కానీ నిర్మాణాత్మక సూచనల ద్వారా ప్రభుత్వానికి విపత్తుకు గురైన ప్రజలకు సహకారం భరోసా ఇవ్వవలసిన బాధ్యత కూడా ప్రతిపక్షాలపై ఉంది. సహజంగా వచ్చే వరద బీభత్సాన్ని ఎన్నోరెట్లు పెంచినటువంటి వ్యవస్థాగత లోపాలు, ఆక్రమణదారుల దురాగతాలు, విజయవాడ ముంపుకు ప్రధానంగా బుడమేరు కొందరి విద్రోహానికి కారణమైతే తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం ఆ పరిసర ప్రాంతాలన్నీ జలమయం కావడానికి మున్నేరు,ఆకేరు వరద ఉధృతి ప్రధాన కారణంగా చెబుతున్నారు ప్రకృతి వైపరీత్యాలను అడ్డుకోవాల్సింది పోయి మానవ వికృత చేష్టలు అవివేకాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించవలసి రావడం గత పాలకుల వెర్రి ఆలోచనలు స్వార్థపు అడుగుల వల్లనే కదా?

### మానవ వికృత చేష్టలకు పరాకాష్ట

సహజంగా జలాశయాలు నదులు వాగులు వంకలు ఈ విశాల భూభాగాన్ని ప్రమాదం నుండి రక్షించడానికి వరద ముప్పు నుండి తప్పించి తమ దారిన తాము వెళ్లి ప్రాజెక్టుల నుండి మిగిలిన నీరు సముద్రం పాలు కావడం అనేది సహజంగా జరుగుతున్న అంశం . ఆగస్టు 30, 31 సెప్టెంబర్ 1 తేదీలలో కురిసిన భారీ వర్షాల కారణంగా బుడమేరు వికృత రూపాన్ని సంతరించుకోవడంతో విజయవాడలో సుమారు నాలుగు లక్షల మంది ప్రజలు అష్టకష్టాలపాలై ఆందోళనకు గురైన విషయం స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరదలోనే పర్యటించి ప్రజలకు భరోసాన్నివ్వడంతో పాటు సహాయక చర్యలను ముమ్మరం చేయడం హామీ ఇవ్వడం ప్రతి వృత్తికి, వాహనాలకు, పశువులకు, కుటుంబ ఆస్తులకు కూడా నష్టపరిహారం ఇస్తామని తెలపడంతో పాటు ఇటీవల ఆర్థిక సహకారం అందించడం కూడా జరిగింది. అయినప్పటికీ ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తుందంటే విజయవాడ ప్రాంత ప్రజలు వరద విపత్తు ఎప్పుడు సంభవిస్తుందోనని ఆందోళన చెందడం కాయం. ఇందుకు సంబంధించి కొంత చరిత్రలోకి వెళితే 19 3 లో ప్రారంభమైన ఈ వరద తాకిడి కుమారు 120 సంవత్సరాలలో 20 సార్లు ఈ ప్రాంతాన్ని తీవ్ర నష్టాల పాలు చేసినట్లుగా చరిత్ర ద్వారా తెలుస్తుంది. బుడమేరుకు వచ్చిన వరదలే ఈ నష్టానికి కారణం అవుతున్నట్లు పరిమిత నీటి ప్రవాహ సామర్థ్యం కలిగినటువంటి బుడమేరులోకి బయట నుండి వచ్చే వరద జలాలను మళ్లించే ఏర్పాటు చేయకపోవడంతో కట్టలు తె 0చుకొని జనావాసాలన్నీ నీ టి పాలవుతున్నాయి . ఇక బుడమేరులోనే సుమారు 100 అడుగుల లోపలికి ఆక్రమించుకొని అనేక నిర్మాణాలు అందులో గత వైకాపా పాలనలో కబ్జా కోరులు విఛలవిడిగా ఆక్రమించుకోవడం ప్రధాన కారణంగా చెబుతున్నారు. కబ్జా దారుల కోరలు పీకి ఆక్రమణలు తొలగించి బుడమేరు సహజ ప్రవాహాన్ని విస్తృతం చేయడంతో పాటు బయటి నీరు అందులోకి పోకుండా ఇతరత్రా చర్యలు తీసుకుంటే ఇంత పెద్ద ప్రమాదాన్ని ఆపవచ్చు కదా! గత ఐదేళ్లుగా ఈ ఆలోచన పాలకులకు రాకపోవడం ప్రత్యేక నీటిలో కొట్టుకుపోవడం ఎంత నిర్లక్ష్యము? తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు వరంగల్ పాటు ముఖ్యంగా ఖమ్మం పట్టణం నీటిలో తేలిపోవడం కూడా కబ్జా కోరల వికృత చేష్టల పుణ్యమే అని స్థానికులు వాపోతుంటే తగిన చర్యలు తీసుకోకుంటే ఎలా ?అక్కడి మున్నే రు,ఆకేరు ప్రవాహాలు దారి తప్పడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక నదుల ప్రవాహాలను మళ్లించడం జలాశయాలు ఆక్రమణలకు గురి రావడంతో విదిలేని పరిస్థితిలో వరద నీరు పట్టణాల్లోకి జనావాసాల్లోకి చేరడంతో తెలంగాణ రాష్ట్రం కూడా సుమారు అదే స్థాయిలో నీట మునిగిన విషయాన్ని తాత్కాలికంగా ప్రభుత్వాలు ఆర్థిక పంట సహాయము ఇతరత్రా ఆదుకున్నప్పటికీ అవి మాత్రమే శాశ్వతంగా ఈ విపత్తు నుండి కాపాడలేవు.

ఈ విపత్తు నుండి కాపాడుకోలేమా....!!

ప్రపంచంలోని కొన్ని దేశాల పరిస్థితులను గమనించినప్పుడు ఫ్రాన్స్ రాజధాని పారిస్, లండన్, న్యూయార్క్, సిడ్నీ, బెర్లిన్ వంటి అనేక అభివృద్ధి చెందిన నగరాలలో అనేక నదులు ప్రవహిస్తున్నప్పటికీ వాటి వల్ల జనా వాసాలు నగరాలు నీట మునిగిన దాఖలా లేదని ఆయా రంగాల నిపుణులు తెలియ చేస్తున్నారంటే అక్కడ విరుగుడు చర్యలు ఎంత గొప్పగా తీసుకున్నారో మనం అంచనా వేయవచ్చు. భారతదేశంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు మాత్రమే కాదు ఇటీవల కేరళ వయనాడులో ప్రకృతి విధ్వంసం కొండ చరియలు విరిగిపోవడం భారీ వరదల కారణంగా జరిగిన ప్రాణ ఆస్తి నష్%శీ%తో పాటు దేశంలోని అనేక రాష్ట్రాలలో ఇదే విపత్తు నిరంతరము కొనసాగుతున్న జాతీయస్థాయిలో పరిష్కారాలను వేతకపోవడం బాధాకరం. ఏటా విజయవాడకు జరుగుతున్న ముప్పును తప్పించడానికి 1964 లో ఏసీమిత్రా కమిటీ , 2015లో నగర విపత్తు నిర్వహణ ప్రణాళిక కమిటీ ఆక్రమణలను తొలగించి మురుగునీటిపారుదలను బలోపేతం చేయడంతో పాటు మరికొన్ని రక్షణ చర్యలు చేపట్టాలని నివేదిక సమర్పించినప్పటికీ అమలుకు నోచుకోకపోవడం సిగ్గుచేటు . ఇక విజయవాడ హైదరాబాదు వరంగల్ తిరుపతి నెల్లూరు ఇతర జిల్లాలలోని ముంపు ప్రాంతాలలో చెరువులు వాగులు, వంకలు, నదులు నాలాలు ఆక్రమణదారుల పరమైన విషయాన్ని మరిచి తాత్కాలిక చర్యలు చేపడితే ప్రయోజనం ఏమిటి? కొండ చరియలు విరిగిపడే ప్రాంతాలకు బదులు నిర్మాణాలకు రక్షణ ప్రదేశాలలో అవకాశం కల్పించాలి, వరదల నియంత్రణకు ప్రభుత్వాలు శాశ్వత చర్యలను చేపట్టాలి, కమిటీలు చేసిన సూచనలను పాటించడంతోపాటు ఆక్రమణలను తొలగించడం ద్వారా ప్రవాహం యొక్క సహజత్వానికి ఇబ్బంది లేకపోవడం వల్ల కూడా ముంపు ఉధృతి తప్పుతుంది. మురుగు కాలువలను ప్రక్షాళన చేయడంతో పాటు ఎత్తైన ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టడం మేధావులు ఆయా రంగాల నిపుణు లతో కమిటీలను ఏర్పాటు చేసి తాత్కాలిక శాశ్వత చర్యలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయడం ద్వారా ఈ విపత్తు నుండి తప్పించుకోవచ్చు. ప్రతి ఏటా నష్టపరిహారం రూపంలో కోటానుకోట్ల రూపాలు ఖర్చు చేసే బదులు నిర్మాణాత్మకంగా శాశ్వత చర్యలు చేపట్టడం ద్వారా ఈ విపత్తును అనేక రెట్లు తగ్గించడానికి అవకాశం ఉన్నది . అదే సందర్భంలో పౌర సమాజం కూడా పాలకులకు సహకరించాలి, ప్రమాద పరిస్థితులకు దూరంగా నివాసాలను మార్చుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవడానికి కూడా కృషి చేయాలి. అదే సందర్భంలో ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణం చేపట్టినప్పుడు ఎత్తైన ప్రదేశాలలో రక్షిత చర్యల మధ్యన కొనసాగిస్తే కూడా ఇలాంటి ప్రమాదాలను మరింతగా తగ్గించడానికి ఆస్కారం ఉంటుంది.

# స్వర్ణాంధ్రవిజన్ 2047( ఎలాక్యూషన్)లో రెండో బహుమతి సాధించిన సయ్యద్ షాహిద్.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో జరిగిన ఎలాక్యూషన్ లో భాగంగా జిల్లా లోని అన్ని మండలాల విద్యార్థినీ, విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో జిల్లా మొదటి బహుమతి మైలవరం మండలం ఇవ్వగా, రెండో బహుమతి నందిగామ మండలం కు,మూడో బహుమతి చందర్ల పాడు మండలం కు వచ్చినది. నందిగామ శ్రీవిద్య పాఠశాలలో ఏడవ వ తరగతి చదువుతున్న సయ్యద్ షాహిద్ కు జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించనందుకు అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు.

# నూతన ఏసిపి గా వెంకటేశ్వర్ రెడ్డి



నిజామాబాద్ సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ఆర్మూర్ పోలీస్ డివిజన్ ఏసిపి గా వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన హైదరాబాద్ లో సిఐడి విభాగంలో విధులు నిర్వహించి బదిలీపై ఆర్మూర్ వచ్చానని తెలిపారు. ఇక్కడే పని చేసిన ఏసీపీ బస్వారెడ్డి డి సి పి గా పదోన్నతులు పొందారు హైదరాబాద్ డిజిపి ఆఫీస్కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఏసిపి మాట్లాడుతూ... పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల రక్షణ తమ ధ్యేయంగా నిధులు నిర్వహిస్తానని. గంజాయి. పేకాట పై పోలీసునిగా ఎల్లవేళలా నిఘా ఉంటుందని. చట్టాన్ని ఎవరు చేతులకు తీసుకోకూడదన్నారు.ఆపదలలో ఉన్న ప్రతి వ్యక్తి 100కు ఫోన్ చేసి పోలీస్ సహకారం అందుకోవాలని తెలిపారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎసిపి గారికి రాజకీయ నాయకులు పోలీస్ అధికారులు పుష్ప గుచ్ఛని అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్, భీంగల్ బాల్కొండ సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల సీనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ ఎంపికలు.



నిజామాబాద్ సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) :తెలంగాణ రాష్ట్రం హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ గారి ఆదేశాల మేరకు అక్టోబర్ 1వ తేదీన టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ బాయ్స్ స్కూల్ ఆర్మూర్ నందు నిజామాబాద్ మరియు కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సీనియర్ మేన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్స్ సెలక్షన్స్ ని నిర్వహించడం జరుగుతుందని నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గంగ మోహన్ చక్రు, ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్ లు తెలియజేశారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు తమ యొక్క ఆధార్ కార్డ్ తో అక్టోబర్ 1వ తేదీ ఉదయము 10 గంటలకు టీఎంఆర్ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ బాయ్స్ స్కూల్ ఆర్మూర్ నందు నిజాంబాద్ జిల్లా హ్యాండ్బల్ కోశాధికారి గట్టడి రాజేష్ కు మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్ కు రిపోర్ట్ చేయవలేను.

# రైల్వే వాగిన్ వద్ద వ్యక్తి ఆత్మహత్య.



నిజామాబాద్ సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) :నిజామాబాద్ నగరంలోని రైల్వే స్టేషన్ లో నిలిచి ఉన్న రైల్వే వ్యాగన్ వద్ద వ్యక్తి ఆత్మహత్యకు గురయ్యాడు. ఓ యువకుడిని ఉరివేసి హతమార్చారు ఈ సంఘటన శనివారం రాత్రి జరిగింది ఆదివారం ఆలస్యంగా వెలుగు చూసింది మూడో టౌన్ ఎస్సై మహేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడిని నదుపేట్ కు చెందిన గణేష్ వయసు 23 గా గుర్తించారు. శనివారం గణేష్ అతని బావమరిది అక్కా బావలు అతని భార్య గొడవల వల్ల విషయంలో మాట్లాడినట్టు తెలిసింది. సాయంత్రం అతని బావమరిది తిరిగి వెళ్ళిన తరువాత గణేష్ మాత్రం రైల్వే వ్యాగిన్ లా వద్ద విఘాత జీవిగా కనిపించాడు. అతని మెడకు మాత్రం తాడుతో ఉరివేసి చెప్పినట్లు గుర్తించిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది గణేష్ హత్యకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.



# వ్యక్తి అదృశ్యం

కోట్ పల్లి సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ఇంట్లో నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన కోట్ పల్లి మండలం అన్నా సాగర్ లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం.. అన్నాసాగర్ కు చెందిన శ్రీకాంత్(27) ఈనెల 25న ఇంట్లోంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన ఆచూకీ లభించలేదు. తండ్రి నర్సింలు పోలీసులను ఆశ్రయించాడు. కేసు దర్యాప్తులో ఉంది.

# ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాలకు హాజరైన టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు



హుజురాబాద్ నియోజకవర్గం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : జమ్మికుంట ప్రతి నిది ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 45వ ప్లీనరీ సమావేశాలకు హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ గవర్నర్ రాజ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, జర్నలిస్టుల సంక్షేమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆనందం, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతిరెడ్డి, కే బాబురావు ల తో పాటు హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజా ఖాన్, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అక్నాపూర్ గ్రామంలో అకాల మరణం పొందిన.. బేగారి రాఘవులు ఆయన కుటుంబానికి 23,720 రూపాయల ఆర్థిక సాయం అందించిన తోటిస్నేహితులు..!!

మృతుడి కుటుంబానికి తోటి స్నేహితులు,గ్రామస్తుల సహాయం....!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని అక్నాపూర్ గ్రామంలో ఊహించని రీతిలో ప్రమాదం,అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి మైత్రి అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి విద్యార్థి మిత్రులు.నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాఘవులు పేయింటింగ్ పని చేస్తూ శుక్రవారం అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న 2004-05 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూపాయలు 10,800/ నగదును సేకరించి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.మిత్రుడు రాఘవులు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా అక్నాపూర్ గ్రామ ప్రజలు, నాయకులు,చందాల రూపకంగా మేము సైతం అంటూ ఆ యొక్క కుటుంబానికి 23,720 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.మొత్తం 34,520 రూపాయలు జమ చేసి వారి యొక్క కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలకు ఆపదలో ఉన్నవారికి సహాయం చేసిన వారందరికీ బేగరి రాఘవులు కుటుంబ సభ్యులు నర్సిములు,సురేష్, శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు,తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# "సత్యశోధక్ సమాజ్" స్ఫూర్తితో, కుల మత రహిత సమాజంకై పోరాడుదాం....

ఇ.నరేష్ జిల్లా నాయకులు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ....



రామగుండం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : మహాత్మ "జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్" 152వ.ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 24 నుండి 30 వరకు జరుగు కుల నిర్మూలన సదస్సు లో బాగంగా ఆదివారం అంతర్గాం మండలం, పెద్దంపేట భగత్ సింగ్ భవన్లో పార్టీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇ.నరేష్ హాజరై మాట్లాడుతూ .కుల పీడనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని, కుల మత భేదం లేని సమ సమాజం రావాలని, కులరక్కసిని కూలదోయాలని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు అనేకమంది మహాత్మ "జ్యోతి బాపులే" స్థాపించిన "సత్యశోధక్ సమాజ్" స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం అనేక పోరాటాలు



నిర్వహించారని, నేడు బిజెపి మోడీ ప్రభుత్వం మనువాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతుందని, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రైతులను కట్టు బానిసలుగా మార్చి వేస్తుందని, అలాగే దేశంలోని యావత్సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు. ఈ కులమతాలకు, కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు మల్లేష్, పివో డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడిపుంజుల జ్యోతి, పొట్యాల మాజీ సర్పంచ్ వేల్పుల సాంబన్న, పెద్దంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, పార్టీ డివిజన్, మండల నాయకులు పైడిపల్లి రమేష్, బొంతు ఆనంద్, గొట్టే శంకర్, లింగంపల్లి శంకర్, ఎన్ రమేష్, కోడిపుంజుల సప్న, బి మదునక్క, పి అమృతమ్మ, కె రాజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువత దేవుని పట్ల భక్తిశ్రద్ధలు కలిగి నిబద్ధతతో ప్రార్థించాలి



రేపల్లె సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) :యువత నిబద్ధతతో దేవుడి పట్ల భక్తి భావం కలిగి ఏసుక్రీస్తుని ప్రార్థిస్తే జీవితంలో అభివృద్ధి చెందటం జరుగుతుందని ఆంధ్ర లూథరన్ ఇవాంజెలికల్ చర్చి సంఘ కాపరి రెవరెండ్ పుట్టా అబ్రహం అన్నారు. ఆదివారం స్థానిక ఏ ఈ ఎల్ సి దేవాలయంలో యువకులు యూత్ సండే ని నిర్వహించారు ఈ సందర్భంగా యువకులు మంజరి ఏంజెల్ స్వీటీ, కట్టుపల్లి సుసన్ లు వాక్యోపదేశం చేశారు వారు మాట్లాడుతూ తోటి వారి పట్ల ప్రేమ కలిగి ఉండాలని , జాలి దయాగుణం కలిగి ఉండాలని దేవుడిని మనస్ఫూర్తిగా వేడుకుంటే అన్ని కార్యక్రమాలు ఈవులు పొందవచ్చునని వారు తెలియజేశారు ఈ సందర్భంగా యువత అందరూ కలిసి సంఘానికి ప్రేమ విందులు ఏర్పాటు చేశారు జాలాది అఖిల్ నీలం మహంతి నీలం విమల్ దేవ్ మట్లపూడి మౌనిక రేగుల గద్ద కమల్ దేవ్. బొడ్డు మనోజ్ సంఘ పెద్దలు సంఘం పాల్గొన్నారు

# మెడికవర్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో 2కె రన్

2కె రన్ ను ప్రారంభించిన సీనియర్ వైద్యులు జీవన్ రావు, వెంకట రమణ..




నిజామాబాద్ సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ప్రపంచ హృదయ (గుండె) దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఆదివారం మెడికవర్ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం 2కె రన్ ను నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా లో వైద్యులు జీవన్ రావు, వెంకట రమణ లు జండా ఊపి ప్రారంభించారు. ఈ రన్ గాంధీచౌక్, బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ఎల్లమ్మగుట్టలోని మెడికవర్ ఆస్పత్రికి చేరుకుంది. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు సందీప్ రావు, రవి కిరణ్ లు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో, వృద్ధులలోనే కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతోందన్నారు. హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణమౌతున్నాయన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలని, ముఖ్యంగా జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. రెగ్యులర్ వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం కూడా గుండె జబ్బులకు ప్రధాన కారణమన్నారు. వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి 30 నిమిషాల శారీరక శ్రమను ప్రతిరోజూ చేయడం వల్ల గుండెను బలపరుస్తుందని, శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తుందని తద్వారా ఊబకాయం, రక్తపోటు, కొలెస్ట్రాల్ను నియంత్రిస్తుందన్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల్య ఆహారం చాలా ముఖ్యమని, జంక్ ఫుడ్, చక్కెర, అధిక కేలరీల ఆహారాన్ని నివారించాలన్నారు. వీటికి బదులుగా మీ ఆహారంలో బాదం, వాల్నట్స్, అవకాడో, క్యారెట్ వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా గుండె సిరలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయన్నారు. ఎక్కువ సేపు మెలకువగా ఉండడం, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల గుండెపై ప్రతికూల ప్రభావం పడుతుందని అటువంటి పరిస్థితిలో తగినంత నిద్ర (7-8 గంటలు) తీసుకోవాలని, ఒత్తిడిని తగ్గించడానికి యోగా, ధ్యానం చేయాలన్నారు. ఇది శరీరం ఒత్తిడి స్థాయిని తగ్గిస్తుందని, ఇది గుండెకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పోషకాహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చన్నారు. సంవత్సరానికి ఒక్కసారి అయిన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ 2కె రన్ లో ఆసుపత్రి ఇంచార్జి స్వామి, మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్, మేనేజర్ సాయి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం

-అక్టోబర్ 3 నుండి 12 వరకు అత్యంత పవిత్రంగా జరగనున్న నవరాత్రోత్సవాలు

-ఇప్పటికే ప్రారంభమైన భవానీ దీక్షలు

-9 తేదీన పల్లకి సేవ, 10న సద్దుల బతుకమ్మ, 11న మహర్నవమి, 12న విజయదశమి



కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : దసరా నవరాత్రులకు సమయం దగ్గర పడుతుంది. మహిమాన్విత మహాదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయంతో పాటు పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నయి. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో అక్టోబర్ 3 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు 12 తేదీ వరకు కన్నుల పండుగగా, ఘనంగా, అత్యంత పవిత్రతతో నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకర్షణీయమైన విద్యుద్దీపాల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.

## కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు

మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన మహాదుర్గ, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు. నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే ప్రారంభం కాగా వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 లేదా నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వనున్నారంటే ....

**3వ తేదీ, గురువారం**

**శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం -**

ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యహవాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, ఆంకురారోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబద్రమండలం, చతుషష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం మరియు వివిధ రకాల పుష్పములతో అమ్మవారికి పుష్పాభిషేకం. 4 తేదీ, శుక్రవారం శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం - ఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ మరియు అమ్మవారికి డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు. 5 తేదీ, శనివారం శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం రోజున ఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ మరియు అమ్మవారికి శాకాంబరీ అలంకరణ. సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ మరియు కొడకండ్ల రాధాకృష్ణ శర్మచే భగవన్నామ సంకీర్తనం. 6 తేదీ, ఆదివారం శ్రీ లలితా దేవి దేవి (కూష్మాండ ) అవతారం - రోజున ఉదయం 8 గం.లకు శ్రీ లలితా దేవి పూజ మరియు గాజులతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు లలిత సహస్రనామం, సౌందర్య లహరి, కనకధార స్తోత్ర పారాయణం. 7 తేదీ, సోమవారం మహాచండీ దేవి (స్కంద మాత) అవతారం రోజున ఉదయం 8 గంటలకు శ్రీ మహా చండీ దేవి పూజ మరియు పండ్లతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు లింగార్చన. తేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి (కాత్యాయని) అవతారం ఉదయం 10 గంటలకు శ్రీ మహాలక్ష్మి దేవి పూజ, అమ్మవారికి నాణాలతో, తామర పూలతో అలంకరణ సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్రనామ పారాయణం. 9తేదీ బుధవారం మూల నక్షత్రం - శ్రీ సరస్వతి దేవి (కాళరాత్రి) అవతారం ఉ.8 గం.లకు శ్రీ సరస్వతి దేవి పూజ మరియు అమ్మవారికి పూలతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు విద్యార్థులచే సరస్వతీ పూజ, పల్లకి సేవ, రతన్ కుమార్ శిష్య బృందంచే శాస్త్రీయ ఆలయ నృత్యాలు. 10వ తేదీ గురువారం దుర్గాష్టమి శ్రీ దుర్గాదేవి (మహాగౌరీ) అవతారం. ఉదయం 8 గంటలకు శ్రీ మహా దుర్గ పూజ మరియు అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు. 11తేదీ శుక్రవారం మహార్నవమి - శ్రీ మహిషాసురమర్ధిని దేవి (సిద్ధి రాత్రి) అవతారం ఉదయం 8 గం.లకు శ్రీ మహిషాసురమర్ధిని దేవి పూజ, అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరణ, రుద్ర సహిత చండీ హోమం. సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం. 12 వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ (విజయదశమి), ఉదయం 8 శ్రీ రాజరాజేశ్వరి పూజ, శమీ పూజ. ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు జరగనున్నాయి. అలాగే ప్రతిరోజు రాత్రి 9 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో దాండియా కార్యక్రమం నిర్వహించనున్నారు. నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యదాయకం అయినందున సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఫారెస్ట్ అధికారులు తిస్కున్న పట్టభూములు తిరిగి పేదలకు ఇవ్వాలి స్మశానవాటిక చుట్టూ పహారీ గోడ నిర్మించాలి..!!

కరెంటు ఏర్పాటు చెయ్యాలనీ ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్.డిమాండ్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : వికారాబాద్ మండల పరిధిలోని జైదుపల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ మహాసభ .నర్సింలు అధ్యక్షతన జండా ఆవిష్కరణ అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి కి సంతాపం ప్రకటించి తరువాత మహాసభ జరిగింది. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, సతీష్ లు పాల్గొనీ మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అనారోగ్యం తో చనిపోవడం దేశానికి ఇండియా కూటమికి తీరని లోటని ఆయన చనిపోయేవరకు పార్టీ కోసం దేశ ప్రజలకోసం సేవలు చేశారు. చనిపోయాక తన దేహాని అనేక మంది రీసర్చ్ కోసం మెడికల్ కాలేజీకి ఇచ్చారు మన మన పార్టీ కార్యకర్తలు కూడా కార్మికుల కోసం కష్టజీవుల కోసం పనిచేయాలి. నాడు వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట పటిమ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం,భూస్వాములకు దొరల గడీలా పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాట స్ఫూర్తి తో పనిచేయాలి. ఈ గ్రామంలో ఉన్న పేదలకు సమస్యలు మంచినీళ్లు తాగడం కోసం మురుగునీరు వస్తుంది. లైట్స్ కరెంట్ సమస్య పరిష్కరించాలని, స్మశాన వాటిక చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలనీ, కరెంటు లైట్స్ ఏర్పాట్లు చెయ్యాలనీ,గ్రామంలో వీధిలైట్లు ట్రాన్స్ ఫార్మర్ సమస్య ఉంది పరిష్కారం చెయ్యాలి. ఇండ్లు ఇండ్ల స్థలాలు, రెషన్ కార్డులు అనేక మంది కి లేవు కాబట్టి అందరికీ ఇవ్వాలి.అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పత్తి మినుములు కంది మక్కా సోయా చిక్కుడు తదితర పంటలు దెబ్బతిన్నాయి అధికారులు కలెక్టర్ వెంటనే గ్రామాలలో పర్యటనలు చేసి పంటలకు పరిహారం ప్రభుత్వం ఎకరాకు 50వేల చొప్పున ఇవ్వాలి. గోదాంగూడ నుండి జైదు పల్లి వరకు రోడ్డు వెంటనే బాగు చెయ్యాలి కరెంట్ జీరో బిల్కులు ఇవ్వాలి. రైతు రుణమాఫీ కొందరికి మాత్రమే మాఫి చేశారు అందరికీ చెయ్యాలనీ,తదితర సమస్యలు వెంటనే



పరిష్కారం చెయ్యాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు పార్టీ సిపిఎం తరపున ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము లేని యెడల ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తున్నము. ఈ కార్యక్రమంలో నూతన శాఖ కార్యదర్శి నాగరం మానిక్యం, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అనసూయ, సత్తయ్య, నర్సింలు,భిక్షపతి నాగులు శ్రీనివాస్ బిచన్న యాదమ్మ మనీలా సాయన్న నర్సింలు వెంకటయ్య. రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం

నామన వెంకట శివన్నారాయణ



బాపట్ల సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : బాపట్ల నియోజకవర్గం, పిట్లవానిపాలెం మండలం, చందోలు గ్రామంలోని, బంగళాముఖి అమ్మ వారి దేవస్థానం నందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని తిరుమలలోని శ్రీవారి లడ్డు విషయంలో జరిగిన అపరాధానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలుపుతూ బంగళాముఖీ అమ్మవారి ఆలయంలో పూర్ణాహుతి హోమం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాపట్ల బీజేపీ సభ్యులు కొట్రా రామకృష్ణ, గంటా నాగమల్లేశ్వరరావు, విష్ణు మూలకల చంద్రమోహన్, పడమటి ధర్మారావు, చిల్ల సత్యనారాయణ, పిట్లవానిపాలెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు హుస్సేన్ బేగ్( దాదా) జనసేన నాయకులు రత్న కుమార్ నామన శ్యామ్ విశ్వహిందూ పరిషత్ బాపట్ల పట్టణ కార్యదర్శి బండ్రెడ్డి రజిని జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు

# బీజేపీసభ్యత్వం కార్యక్రమం విజయవంతం చెయ్యండి కేంద్ర ప్రభుత్వపథకాలు ప్రజలవద్దకు తీసుకెళ్ళాలి

డా జాడి రామరాజు నేత



సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) :సెప్టెంబర్ 29 ఆదివారం రోజున కొత్తగూడ మండల కేంద్రం లో బీజేపీ మండలపార్టీ అధ్యక్షులు యాదగిరి మురళి ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సభ్యత్వ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా బీజేపీ కొత్తగూడ మండల ఇంచార్జి డా జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ కార్యకర్తలందరూ గత నెల రోజులుగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఎంతో ఉత్సహంగా పాల్గొంటూ, కొత్తగుడ మండల కేంద్రంలో గతం కంటే ఎక్కువగా సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, అదే ఉత్సాహం తో ములుగు నియోజకవర్గంలోనే ముందంజలో కొత్తగూడ మండలం ఉండాలని సూచించారు.అంతే కాకుండా ఈ కార్యక్రమం ద్వారా మోడీ గారి యొక్క పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు, తద్వారా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు , అందుకుగాను బీజేపీ శ్రేణులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ, వారికి ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మదు, ప్రవీణ్ చారి, పరుశు రాం, యాకయ్య, రూప్ల, హరిలాల్,రవీందర్, రామచందర్, కటకం మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డి ఎఫ్ నిధులతో ప్రతి డివిజన్ కి అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయింపు....

**అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలిపిన డివిజన్ ప్రజలు...**



రామగుండం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎస్ డి ఎఫ్ నిధులతో ప్రతి డివిజన్ కి అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని లో భాగంగా 7వ. డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి,ఆదివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్ అద్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అద్యక్షుడు బొంతల రాజేష్,7వ. డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.బొంతల రాజేష్ అన్న మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం తో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లో ముందుంటుంది అని, గోదావరిఖనికి గుండెకాయ అయినా లక్ష్మీ నగర్ ని సుందరీకంగా, రోడ్డు వెడల్పు అండర్ గ్రౌండ్ వైరింగ్ తో పాటు గోదావరిఖని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. 1%ఇ%800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెచ్చిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ అన్న దక్కుతుంది. స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని, సింగరేణిలో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ విధులు చేస్తున్న వారిని పంపించి స్థానిక యువతకే 80% ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని, ఎమ్మెల్యే పట్టు పట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాలు మౌనిక రాజు, అరిఫ్, కొదటి వినోద్, అజయ్,అక్బర్, కళ్యాణ్, ఓదెలు కాలనీవాసులు ఆర్కెటి శంకర్, దశరథ, నరేష్, విమల , నంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై నేడు ధర్నా చౌక్ వద్ద బిజెపి ధర్నా

**-ధర్నాకు భారీ గా రైతులు తరలి రావాలి**

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలవుతున్న రైతులకు రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద 24 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు రూ,2500 రేషన్ కార్డులు, పెన్షన్ల పెంపు, వంటి హామీలన్నీ అమలు కోసం బిజెపి నేడు ధర్నా చౌక్ వద్ద భారీ ఎత్తున 24 గంటల ధర్నా చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ ధర్నాలో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుండి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## హలో మాల - చలో రాయచోటి జయప్రదం చేయండి

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కరపత్రాలు విడుదల**



నందలూరు, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : మాల మహానాడు ఆధ్వర్యంలో హలో మాల- చలో రాయచోటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్ పిలుపునిచ్చారు. ఆదివారం నందలూరు బస్టాండ్ కూడలిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తొలిసారిగా అన్నమయ్య జిల్లా కేంద్రంలో తలపెట్టిన హలో మాల చలో రాయచోటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున మాలలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రాజంపేట డివిజన్ కార్యదర్శి పెనుబాల నాగసుబ్బయ్య మాట్లాడుతూ మాలల ఐక్య పోరాటంతోనే వర్గీకరణ నిలుపుదల సాధ్యమవుతుందన్నారు. పెద్ద ఎత్తున మాలలు ఆరవ తేదీ రాయచోటి కి స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. భావితరాల భవిష్యత్తు కోసం మాలలు ఏకమై వర్గీకరణను అడ్డుకోకపోతే పూర్తిస్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉందని సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నేతలు కాకి చంద్ర, ఇరువురి శివయ్య, తుమ్మాది శివశంకర్. పత్తూరి నారాయణ. పాలెం చంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ



నందలూరు, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ అరవపల్లి నందు విభ ఎరుడైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయ భాస్కరరావు చే వారి కార్యాలయము నందు డ్రైయర్స్ ఇంగ్లీష్ పుస్తకం ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ, స్పెషల్ పోలీస్ మన్నెం రామ మోహన్ మాట్లాడుతూ ఇవాళ డాక్టర్ జయభాస్కర్ రావు ఆవిష్కరించిన డ్రైయర్స్ ఇంగ్లీష్ అనే ఈ పుస్తకం విద్యార్థులకు సులభ శైలి పదజాలంతో వ్యాకరణం నేర్చుకొనుటకు రచయిత చాలా చక్కగా ఈ పుస్తకంలో వివరించటం జరిగిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఇటువంటి పుస్తకాలు చదవడం వారి భవిష్యత్తు నిర్దేశానికి ఎంతో మంచిది అని తెలుపుతూ, ఇటువంటి మంచి పుస్తకాలను వారి స్కూల్ గ్రంథాలయం నందు ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మీ స్కూలు నందు ఉన్న పిల్లలకే కాకుండా నెలలో ఒక మారు ఇటువంటి పుస్తకాలను చదివే అవకాశం బయటి పిల్లలకు కూడా కల్పించవలసిందిగా జయ భాస్కరరావు ను కోరడం జరిగింది.అందుకు విభా ఎరుడైట్ స్కూల్ చైర్మన్ జయ భాస్కర రావు స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగ పడే విధంగా మంచి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఎప్పటినుంచో నా ఆకాంక్ష అంటూ మరిన్ని మంచి పుస్తకాలతో గ్రంథాలయం ను నింపడమే కాకుండా ఐఏఎస్ స్టడీ మెటీరియల్ కూడా ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని, తదుపరి మా స్కూల్ విద్యార్థులకే కాకుండా బయట విద్యార్థులకు కూడా నెలలో ఒకరోజు పుస్తక పఠనానికి అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కుర్రా మణి యాదవ్, పోతురాజు మస్తానయ్య,లయన్ కొత్తపల్లి రాజా చారి, వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోడపోతుల రాము, కానకుర్తి వెంకటయ్య మరియు బెస్త సుబ్రహ్మణ్యం ( మట్టి బాబు)పాల్గొనడం జరిగింది.

# సింగరేణి కి రావలసిన 33 వేల కోట్ల బకాయిలు ఇప్పించాలి.....

**-ఐఎన్టీయుసి వల్లే గుర్తింపు పత్రం ఇవ్వడం లో ఆలస్యం జరిగింది.....**

**-ఐఎన్టీయుసి మా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదు సింగరేణి కి బకాయిలు ఇప్పించాలి.....**

**-రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీతారామయ్య.....**





రామగుండం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : సింగరేణి కి రావలసిన 33 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని, లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో జరిగిన ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వ సంస్థలైన జెన్ కో, ట్రాన్స్ కో లకు బొగ్గు, విద్యుత్ ను సరఫరా చేసిందని, గత ప్రభుత్వం హయాంలో బొగ్గు అమ్మినవి 12 వేలు, విద్యుత్ సరఫరా చేసినందుకు 17 వేల కోట్ల రూపాయలు సింగరేణి కి చెల్లించకుండా 29 వేల కోట్ల రూపాయలు బకాయి పడ్డదని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా 4వేల కోట్ల వరకు బకాయి పడ్డదని, మొత్తం 33 వేల కోట్ల రూపాయలు బకాయిలు సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 33 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించక పోతే సింగరేణి సంస్థ అప్పుల్లో కూరుకు పోయి సంస్థ మనుగడ కష్టమవుతుందని, దాని వల్ల కార్మికుల కు వేతనాల చెల్లింపు, సంస్థ విస్తరణ కోసం, అభివృద్ధి కోసం, మిషనరీ కొనుగోలు కు ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇట్టి విషయంలో గుర్తింపు సంఘం ఏఐటీయుసి రాష్ట్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని, అదేవిధంగా సెప్టెంబర్ 20 న లాభాల్లో వాటా ప్రకటన సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 33 వేల కోట్ల రూపాయలు చెల్లించాలని అడగడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే పరిస్థితి లో లేదని, గత కేసిఆర్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని అన్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల కు ఐఎన్టీయుసి నాయకులు మా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాకుండా సింగరేణి కి బకాయిలు ఇప్పించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి బకాయిలు ఇవ్వకుంటే సంస్థ మనుగడ కొనసాగాలంటే ఇబ్బంది అవుతుందని చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇవ్వకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. సింగరేణి లో ఐఎన్టీయుసి వల్లే గుర్తింపు పత్రం ఆలస్యం జరిగిందని ఆయన ఆరోపించారు.ఆరు ఏరియాలు గెలిచినం అని గుర్తింపు పత్రం ఇవ్వాలని ఐఎన్టీయుసి, ఓట్లు ఎక్కువ వచ్చాయని ఏఐటియుసి కే గుర్తింపు పత్రం ఇవ్వాలని, యాజమాన్యం తో వాగ్వాదం జరిగిందని ఆయన అన్నారు. తొమ్మిది నెలల ఆలస్యం తో సెప్టెంబర్ 9 న గుర్తింపు పత్రం ఏఐటియుసి కి యాజమాన్యం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. గుర్తింపు పత్రం రాగానే కార్మికుల సమస్యల పై అక్టోబర్ లో స్ట్రక్చర్, జేసిసి సమావేశాలు ఏర్పాటు చేయాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందని, అదేవిధంగా 2023-24 లో కంపెనీ కి వచ్చిన లాభాల్లో వాటా 35 శాతం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కోరడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం తో ఈ నెల 18,19 తేది లలో జరిగిన సమావేశంలో లాభాల్లో వాటా ప్రకటన, కాంట్రాక్టు కార్మికుల కు వేతనాలు పెంచాలని, లాభాల్లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగిందని, యాజమాన్యం ఇట్టి విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సెప్టెంబర్ 20 న లాభాల్లో వాటా 33 శాతం కార్మికుల కు చెల్లిస్తామని ప్రకటించడం జరిగిందిని, దానికి ముందు రోజు రాష్ట్ర ప్రభుత్వం కు సింగరేణి నుంచి వరద బాధితులకు సహాయం కోసం 10 కోట్ల 25 లక్షల రూపాయల చెక్ ను అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. దీని పై కొన్ని కార్మిక సంఘాలు తమ ఇష్టం వచ్చినట్లు కార్మికుల అనుమతి లేకుండా ఎట్లా ఇస్తారని గగ్గోలు పెట్టాయని, కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తూ రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. కార్మికుల వేతనం నుంచి కట్ చేయకుండా కంపెనీ కి వచ్చిన లాభాల్లో నుంచి చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు. సింగరేణి లో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కు కూడా లాభాల్లో వాటా ఇవ్వాలని ఏఐటియుసి డిమాండ్ చేయడం వల్ల బోనస్ కింద 5వేల రూపాయలు ఇచ్చేందుకు యాజమాన్యం ఒప్పుకుందని ఆయన అన్నారు. ఇది ఏఐటియుసి సాధించిన ఘనత అని ఆయన అన్నారు. లాభాల్లో వాటా ప్రకటన చేసిన తర్వాత కూడా పలు కార్మిక సంఘాలు ఏఐటియుసి పై విమర్శలు చేశారని, వారి విమర్శలను ఆధారాలతో సహా చూపెట్టి తిప్పి కొట్టడం జరిగిందని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, టిబిజికెఎస్ యూనియన్ పైరవీలు తప్ప సింగరేణి కార్మికులకు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యల తో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తామని ఆయన అన్నారు. సింగరేణి లో ఏఐటియుసి ఓడినా, గెలిచినా కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటాలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం లో అధికారంలో ఏ పార్టీ ఉన్న సింగరేణి రక్షణ కోసం, అభివృద్ధి కోసం, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు విరమించదని ఆయన అన్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండి ఏఐటియుసి ఇచ్చే పోరాట కార్యక్రమాల్లో పాల్గొనాలని, సింగరేణి లో ఏఐటియుసి ని నిర్మాణపరంగా, ఆర్థికంగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు మాట్లాడగా ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ తో పాటు పిట్ కార్యదర్శులు, ఆఫీసు బేరర్ లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాల కుల బాంధవుల, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం....

**తాము సుప్రీం కోర్టు తీర్పుకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం కాదు.....**

**డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే కోరుకున్నాం....**

**-చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి....**



రామగుండం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : తాము సుప్రీం కోర్టు తీర్పుకు, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకం కాదని, డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే కోరుకున్నామని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామగుండం ఎన్టీపీసీ శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన మాల కుల బాంధవుల, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, నాగరాజు, సమతా సైనిక్ దళ్ జాతీయ కార్యదర్శి దిగంబర్ కాంబ్లే, టీమ్ జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్, ఇతర అతిథులతో కలిసి , అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తాజాగా కులగణన జరిగిన తర్వాతే దామాషా పద్ధతిలో వర్గీకరణ రిజర్వేషన్ల అమలు జరగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. మాలలపై భయంకరమైన దాడి జరుగుతోందనీ, మందకృష్ణ మాదిగ, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాలలపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. మాదిగలకు మాలలు ఎప్పుడు వ్యతిరేకం కాదనీ, తప్పుడు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అప్రదిష్టపాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎన్నికల సమయంలో తమపై తప్పుడు ప్రచారం చేశారనీ, ఇప్పుడు సైతం తాము మాదిగలకు వ్యతిరేకమంటూ ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు. అన్ని కులాలు సభలు, సమావేశాలు నిర్వహించు కుంటారని, మాలలు సభ జరుపుకుంటేనే, సమావేశం నిర్వహించు కుంటేనే ఎందుకింత కక్ష, ద్వేషమని ప్రశ్నించారు. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఎస్సి వర్గీకరణపై పోరాడుతామని తెలిపారు. ప్రతి జిల్లాలోని మాల కులస్తులు, ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని, ఐక్యతతోనే మన హక్కులు సాధించుకుంటామని పిలుపునిచ్చారు. మాలలందరినీ ఐక్యం చేస్తూ నవంబర్ లో హైదారాబాద్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. ఈ సమ్మేళనానికి టీమ్ జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్ అధ్యక్షత వహించగా మాల సంఘం సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, ముక్క సుదర్శన్, కె.ఆనంద్, కార్పొరేటర్లు జేవి. రాజు, దొంత శ్రీనివాస్, దేవ వెంకటేశం, దామెర నర్సయ్య, కె.రమేష్, పసుల రామ్మూర్తి, భాస్కర్, సర్వయ్య, జగన్ మోహన్, కూన రవి కుమార్, దీపక్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి వేల సంఖ్యలో మాల కులస్తులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## "మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన" సదస్సుకు సంఘీభావం తెలిపిన, అంతర్గాం మండల మాల మహానాడు నాయకులు మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం.....



రామగుండం: సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : అంతర్గాం మండల కేంద్రంలోని అంతర్గాం మండల మాల మహానాడు నాయకులు మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు సంఘీభావం తెలపడానికి ,అంతర్గాం మాల మహానాడు నాయకులం హాజరు కావడం జరిగిందని ఉరిమెట్ల రాజలింగం తెలిపారు. ఈ సందర్భంగా అంతర్గాం మండల మాల మహానాడు నాయకులు మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం మాట్లాడుతూ, మాలా ఉద్యోగులు చేపట్టినటువంటి మాలా ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సుకు అంతర్గాం మండల కేంద్రం నుండి మాల మహానాడు కుల బాంధవులు, వారికి సంఘీభావం తెలపడానికి వెళ్లడం జరిగిందని ,అలాగే రాబోయే కాలంలో మా రామగుండం నియోజకవర్గంలో మాలల ఐక్యత కోసం ప్రతి ఒక్క మాల ముద్దుబిడ్డలను ఏకతాటిపై నడిపించి, మాలల ఎదుగుదలకు సహకారం అందిస్తామని, ఈ దేశంలోని కుల వ్యవస్థ సమాజంలో ఆకలికి అవమానాలకు నేటికీ గురవుతూనే ఉన్నాం. మానవాళి సంక్షేమానికి ప్రజారక్షకులుగా, వనరుల వెలికితీతకు, పర్యావరణ పరిరక్షణకు నాటి నుండి నేటి వరకు సంపద సృష్టిస్తున్న వీర యోధులు విధేయతకు ప్రేమ కరణకు నిలువెత్తు నిదర్శనం మాలలేనని, అంబేద్కర్ జ్ఞానమార్గంలో పయనించి విద్యావంతులుగా ఎదిగి ఉద్యోగులుగా స్థిరపడిన మాల విద్యవంతులారా మన వాడ ప్రజల ఎదుగుదలకు, మన జాతి ఐక్యతకు అండగా నిలబడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని, పిడికెడు ఆత్మగౌరవం కోసం నేటికీ పోరాడవలసిన దుస్థితిలో ఉన్నాం అయినా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో విజయం వైపు పయనించాలని, ప్రతి ఒక్క మాల బిడ్డకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల మాల మహానాడు నాయకులు మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, మాజీ సర్పంచ్ ఆముల శ్రీనివాస్, కత్తెర మల్ల రాజ లింగయ్య, మాల మహానాడు యువకులు మగ్గిడి సాగర్, స్వరన్, కందుగుల కుమార్, వేల్పుల సుధాకర్, అంతర్గాం మండల మాల మహానాడు నాయకులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరచింతలో బిజెపి సభ్యత్వాన్ని ప్రారంభించిన నగరశాఖ నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఆ పార్టీ నగర శాఖ నాయకులు ఎం రాజు. ప్రతి బూత్ లో వెయ్యి సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులు ఎంపిటిసిలు బిజెపి అభ్యర్థులు గెలిపి గెలిచే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉధృతంగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమ సమాజం కొరకు మహిళా శక్తి పోరాటాలలో భాగస్వామ్యం కావాలి....

**నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి....**




రామగుండం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : జాతీయ మహిళా సమఖ్య పెద్దపెల్లి జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఆదివారం గోదావరి ఖని భాస్కర్ రెడ్డి భవన్ లో రమ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ, దేశంలో సనాతన ధర్మం పేరుతో స్త్రీలపై విధించిన ఆంక్షలు మూఢాచారాలు కట్టు బాట్లతో ,కౌటి ల్యుని నీతి సూత్రాలతో మనువు ప్రవేశపెట్టిన సనాతన ధర్మాల పేరుతో సాంప్రదాయాలు మహిళా శక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని, వీటిని ప్రతిఘటించి పెట్టుబడిదారీ వ్యవస్థకు ఘోరి కట్టి పురుష ఆదిపత్యము లేని దోపిడీ పీడన అణిచివేత లేని స్త్రీ పురుష సమానత్వంతో కూడిన సమసమాజ నిర్మాణం కై, మహిళా లోకం ప్రతిఘటన పోరాటాలలో మమేకం కావాలని నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఒక్క మాతృ స్వామికి వ్యవస్థలో తప్ప అన్ని వ్యవస్థల్లో స్త్రీలు అణచివేతకు, అత్యాచారాలకు వరకట్న దురాచారాలకు బలి అవుతూ వచ్చారని ఆవేదన వెలిబుచ్చారు. ఇంటి పని ,వంట పని చేసే మహిళలను రాజకీయాల్లో రాణించడానికి భారత జాతీయ మహిళా సమాఖ్య మహిళా లోకంలో వర్గ చైతన్యాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. చట్టసభలలో 50 శాతం గా ఉన్న మహిళలకు కనీసం 33% కల్పించడానికి పాలకవర్గాలు అనేక సాకులు చూపుతూ, దాటవేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఢిల్లీ కేంద్రంగా జాతీయ మహాసభలు నిర్వహించుకోనున్నామని దానిలో భాగంగా రాష్ట్ర జిల్లా నిర్మాణ మహాసభలను నిర్వహించుకుని సభ్యత్వ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని, గ్రామస్థాయిలో ఎన్ ఎఫ్ ఐ డబ్లు నిర్మించి మహిళ సాధికారిక పోరాటాలు తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ, జనాభాలో సగభాగంగా ఉన్న మహిళ శక్తి వినియోగించకుండా దేశ అభివృద్ధి జరగదని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలన మహిళా స్థితి దిగ జార్చి కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలు అవలంబిస్తూన్నాడని, వీటిని తిప్పికొట్టడానికి మహిళలు ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కే.కనక రాజ్,మహిళా సమాఖ్య నాయకురాలు కామ్రేడ్ మడికొండ ఓదే మ్మ కామ్రేడ్ చింతల సుజాత తదితరులు మాట్లాడారు. ఈ సమావేశం లో నూతనంగా కన్వీనింగ్ కమిటీ వేయడం జరిగింది. కన్వీనర్ గా ఆసాల రమా, కో కన్వీనర్ గా శనిగరపు తిరుమల, సభ్యులుగా ఓదెమ్మ, తా టిపెల్లి భాగ్య, కలవెన విజయలక్ష్మి, సుజాత, తార, విజయ, రాజమ్మ, లను ఎన్నుకోవడం జరిగింది. ఇంకా ఈ సమావేశం లో బోడకుంట్ల విజయ, అశాల ఓదెక్క అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 1,09,729 ఖాతాల్లో రూ. 173.69 కోట్ల జమ

-90 శాతం మేర లబ్ధిదారులకు ఆర్థిక సహాయం జమచేశాం.

-లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో సమస్యల వల్ల మిగిలిన 10 శాతం పెండింగ్.

-లబ్ధిదారులు వెంటనే బ్యాంకు ఖాతాలను సరిచేసుకోవాలి.

-ఇందుకు నగరపాలక సంస్థ అధికారులు సాయపడతారు.

-ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

-నష్టపోయిన ప్రతికుటుంబానికీ పరిహారం అందుతుంది.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : విజయవాడ, సెప్టెంబర్ 29:ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందుతోందని.. ఇప్పటికే 90% మేర లబ్ధిదారులకు పరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో జమైందని.. మిగిలిన 10 శాతం కూడా బ్యాంకు ఖాతాల్లో సమస్యల వల్ల పెండింగ్లో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన తెలిపారు. వరద ప్రభావంతో ముంపునకు గురైన ఇళ్లకు సంబంధించి 75,427 కుటుంబాల ఖాతాల్లో దాదాపు రూ. 160.47 కోట్ల మేర నగదు జమచేయడం జరిగిందన్నారు. 4,315 కుటుంబాలకు సంబంధించి బ్యాంకు ఖాతాల సమస్యలు ఉత్పన్నమయ్యాయని.. మరో 8 వేల కుటుంబాలకు సోమవారం డీబీటీ ద్వారా ఖాతాల్లో ఆర్థిక సహాయం జమకానుందని తెలిపారు. త్రిచక్ర వాహనాల నష్టాలకు సంబంధించి 3,149 మందికి, ద్విచక్రవాహనాలకు 30,722 మందికి, తోపుడుబళ్లకు 431 మందికి విజయవంతంగా వారి ఖాతాల్లో పరిహారం జమైనట్లు తెలిపారు. ఇళ్లు, త్రిచక్ర, ద్విచక్ర, తోపుడుబండ్లకు సంబంధించి మొత్తంమీద ఇప్పటివరకు 1,09,729 ఖాతాలకు దాదాపు రూ. 173.69 కోట్ల మేర సొమ్ము జమ చేసినట్లు వివరించారు. బ్యాంకు ఖాతాల సమస్యలున్న కేసులను క్షుణ్నంగా పరిశీలించి, లబ్ధిదారులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. బ్యాంకు ఖాతాల్లో సమస్యలు ఉన్నవారు తమ బ్యాంకు ఖాతాలను సరిచూసుకోవాలని, సత్వరం బ్యాంకును సంప్రదించి ఆధార్‌తో బ్యాంకు ఖాతాను లింక్ చేసుకోవాలని సూచించారు. ఈ విషయంలో విజయవాడ నగరపాలక సంస్థ అధికారులు సహాయం అందిస్తారని వివరించారు. బ్యాంకు ఖాతా వివరాలు సరైన విధంగా నమోదు చేసుకుంటే.. సోమవారం సాయంత్రంలోగానే జమ చేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్కరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని.. నష్టపోయిన ప్రతికుటుంబానికి ఆర్థిక సహాయం తప్పనిసరిగా అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క బాధిత కుటుంబానికి పరిహారం అందకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతోనే పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ సృజన తెలిపారు. ఆర్థిక సహకారానికి సంబంధించిన ప్రతి అర్జీని పరిశీలించి, పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే సతీమణి డివిజన్ సందర్శన.....



రామగుండం: సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు సమస్యలు తెలుసుకుంటూ వెంటనే స్పందించి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పరిష్కరించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ. డివిజన్‌లో శనివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు వారిసతీమణి మనాలి ఠాకూర్ పార్టీ శ్రేణులతో సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలను స్వయంగా కలిసి సమస్యలను సవినయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారాలు ఉండడంతో వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్థానికులు మనాలి ఠాకూర్ దృష్టికి తీసుకువెళ్లారు. అదే విధంగా మౌలిక సదుపాయాల కల్పన, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా ఆదివారం వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు వెంటనే డివిజన్ లోని కాలనీలు సందర్శించారు. ప్రత్యేక మిషన్ ద్వారా రోడ్లకు ఇరువైపున ఉన్న చెత్త చెదారాలు, తుమ్మ పొదలను తొలగించి, రాకపోకలకు అనుకూలంగా చేశారు. దీంతో డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలా సమస్యలు అడిగి తెలుసుకుని, వెంటనే స్పందించిన ప్రజా ప్రతినిధులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, కార్పోరేటర్ ముస్తాఫా, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షుడు గట్ల రమేష్, మాజీ కార్పొరేటర్ గడ్డం శ్రీను తదితరులున్నారు.

## ఒంగోలు చేరిన రామన్న-వెంకన్న మహా పాదయాత్ర...

త్రివేణి అధినేత వీరేంద్ర చౌదరిని సత్కరించిన వినయకుమార్ పుట్ట..



రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజకవర్గం,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : త్రివేణి విద్యా సంస్థల చైర్మన్, గొల్లపూడి వీరేంద్ర చౌదరి 2004 ఏడాది నుండి ప్రతీ లీపు సంవత్సరం (నాలుగేళ్లకు ఒకసారి) భద్రాచల రామయ్య సన్నిది నుంచి తిరుమల శ్రీవారి సన్నిదికి పాదయాత్ర సాగిస్తున్నారు. ఈ క్రమంలోనే 18/09/24 పౌర్ణమి నాడు 7వ సారి మహా పాదయాత్ర ప్రారంభించి నేడు ఒంగోలు సమీపంలోని వారి స్వగ్రామమైన దొడ్డవరానికి చేరుకున్నారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లికి చెందిన ప్రముఖ యోగ శిక్షకులు పుట్ట వినయకుమార్ గౌడ్ త్రివేణి సిబ్బందితో కలసి వారి అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరిని సత్కరించి, అభినందనలు తెలిపారు. వారి యోగక్షేమాలు తెలుసుకోని, తిరుమల వరకు వారి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వీరేంద్ర చౌదరి యాత్రా బృందంతో కలసి 7 వేల అడుగులు పాదయాత్ర చేశారు. శ్రీవారి కటాక్షంతోనే మహా పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యామని, ఈ అవకాశం కల్పించిన త్రివేణి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గడీల శ్రీధర్ గౌడ్, త్రివేణీ సీఆర్ఓలు సాయి నర్సింహ రావు, వెంకట్రావు, ఏసీఆర్ఓలు నరేష్, సతీష్, ఇంచార్జీలు రామకృష్ణ, కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టీపీసీ లో ఘనంగా జరుపుకున్న హిందీ పఖ్వాడా 2024 ముగింపు వేడుకలు.....



రామగుండం సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : రామగుండం ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్షిఫ్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో హిందీ పఖ్వాడ-2024 ముగింపు వేడుకను ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు హాజరైన , రోజువారీగా హిందీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన అనేక ఆకర్షణీయమైన కార్యకలాపాలతో గుర్తించబడింది. అధికారికంగా ఉత్సవ జ్యోతి వెలిగించడంతో వేడుక ప్రారంభమైంది, అనంతరం హిందీ రాజ్‌భాషా అధికారి ఆదేశ్ కుమార్ పాండే హిందీ పఖ్వాడా నివేదికను సమర్పించారు.కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ , దేశానికి ఏకీకృత భాషగా హిందీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు, భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వంతో వారిని పెంపొందిస్తూ, వారి పిల్లలకు భాష నేర్పించాలని, తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఒక గొప్ప ప్రధాన



శక్తివంతమైన సాంస్కృతిక కార్యక్రమం. టౌన్‌షిప్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించారు, ఇది ప్రేక్షకులను ఆకట్టుకుంది, వేడుకకు పండుగ స్ఫూర్తిని జోడించింది. ఈ కార్యక్రమం బహుమతి పంపిణీ కార్యక్రమంతో ముగిసింది, ఇందులో పక్షం రోజులలో నిర్వహించిన 14 విభిన్న పోటీలలో విజేతలను సత్కరించారు. ఈ పోటీల్లో ఉద్యోగులు, కుటుంబాలు, విద్యార్థులు, రిపోర్టర్‌లు, సిఐఎస్ఎఫ్ ఐసిఎచ్ లతో సహా వివిధ వాటాదారుల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. వేడుకలో అన్ని జనరల్ మేనేజర్ లు, హెడ్ అఫ్ హెచ్ వోడి లు, డి ఎం ఎస్ లు సీనియర్ సభ్యులు, యూనియన్, అసోసియేషన్‌ల ప్రతినిధులు ప్రేక్షకులతో 300 మంది పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ షురూ

-శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ లవన్ కుమార్ స్మారకార్థ

-ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ సహకారంతో..



హుజురాబాద్ నియోజకవర్గం ,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : జమ్మికుంట (ప్రతి నిది ) శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం.. ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సహకారంతో హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ టోర్నమెంట్ ను సబ్బని వెంకట్ ప్రారంభించి మాట్లాడారు. లవన్ కుమార్ క్రికెట్ కోచ్ గా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కోచింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. చిన్న వయసులోనే లవన్ అందరికీ దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. చదువులతో పాటు క్రీడలు ముఖ్యమేనని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. సరైన ప్రోత్సాహకం లేక క్రీడల్లో యువకులు రాణించలేకపోతున్నారని చెప్పారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో తన తండ్రి సబ్బని సంపత్ స్మారకార్థం అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు, పరకాల నియోజకవర్గాల్లో ఈ టోర్నమెంట్ ఉంటుందని పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలనే తన పిలుపు మేరకు వందల మంది యువకులు సామాజిక సేవలో పాల్గొంటున్నారని వెంకట్ వెల్లడించారు. రాష్ట్రంలోని 60 నియోజకవర్గాల్లో దాదాపు 120 కి పైగా సోషల్ మీడియా గ్రూపులలో నిరంతరం అవసరమైన వారికి రక్తం అందజేయడంలో తన టీం సభ్యులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతీ యువకులు రక్తదానం ఆవశ్యకత తెలుసుకోవాలని, రక్తదానం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పదిమందిని



రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా 10 వేలు అందించనున్నారు. క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం అనంతరం సామాజికవేత్త వెంకట్ హై స్కూల్ గ్రౌండ్ లో గ్రంథాలయ పరిసరాలను, గ్రంథాలయాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమయ్యే యువకులతో మాట్లాడారు. వారికి అవసరం అయ్యే స్టడీ మెటీరియల్ ఉచితంగా 20 సెట్లు అందజేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతీ యువకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మరోచోట భవనానికి నెలకు అవసరమయ్యే రెంటును తాను అందిస్తానని పేర్కొన్నారు.

# సత్య సాయి ని కాదని ఏలూరు నుంచి గతంలో నీళ్లు తెచ్చారు

-సత్యసాయి పథకానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

-సత్యసాయి నీ కాదని గతంలో ఏలూరు నుంచి నీళ్లు తెచ్చారు

-360 కిలోమీటర్ల దూరంలో ఏలూరు నుంచి నీటిని గతంలోనే వ్యతిరేకించాం

-మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



అమరచింత వనపర్తి జిల్లాసెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : మక్తల్ నియోజవర్గం పక్కనే కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణానది నుంచి నీటిని తీసుకొచ్చే సత్యసాయి పథకాన్ని కాదని... ఎక్కడో 360 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం బ్యాక్ వాటర్ సమీపంలో ఏలూరు నుంచి నీటిని తీసుకువచ్చే మిషన్ భగీరథ పథకాన్ని గతంలోనే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూర్తిగా వ్యతిరేకించామని, మిషన్ భగీరథ పై పూర్తిగా ఆధారపడి సత్యసాయి పథకాన్ని నిర్లక్ష్యం చేశారని దాని ఫలితంగానే మక్తల్ తో పాటు ఇతర నియోజకవర్గంలోనూ నీటి ఎద్దడి సమస్య వచ్చిందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దుయ్యబట్టారు. గత 20 ఏళ్లుగా మక్తల్ తో పాటు 100కు పైగా గ్రామాలకు తాగునీటినందిస్తున్న సత్యసాయి పథకాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తీసుకొస్తామని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. 1999లో సత్యసాయి తాగునీటి పథకం పనులు ప్రారంభించి 2001లో పూర్తిచేసి ..దాదాపు 42 కోట్ల రూపాయల వ్యయంతో 112 గ్రామాలకు నీళ్లు ఇచ్చేవారని అన్నారు. మూడు క్లస్టర్లలో భాగంగా మక్తల్ క్లస్టర్లో 86 గ్రామాలు, జూరాల క్లస్టర్లో 18 గ్రామాలు, జడ్చర్ల క్లస్టర్ లో 8 గ్రామాలకు నీళ్లు ఇచ్చారని.. 2001లో ఈ పథకాన్ని ఆర్డబ్ల్యూఎస్ కు అప్పగించారని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కమిటీ ఏర్పాటు చేసి, కలెక్టర్ చైర్మన్గా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్పీ కార్యదర్శిగా, మక్తల్ ,అమరచింత, జడ్చర్ల ఎమ్మెల్యేలు, ఎస్పీ ,సత్యసాయి ట్రస్ట్ మెంబర్ ను సభ్యులుగా నియమించారని తెలిపారు. 2019 వరకు సత్యసాయి తాగునీటి పథకాన్ని ఎల్ అండ్ టీ కంపెనీ చూసిందని .. ఆ తర్వాత మిషన్ భగీరథంలో విలీనం చేశారని అన్నారు. 2022 వరకు మెగా కంపెనీ మెయింటెనెన్స్ చేయగా ఆ తర్వాత పూర్తిగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. గతంలో 2017లో సత్యసాయి పైప్ లైన్ డామేజ్ అయితే దాదాపు మూడు నెలలపైగా నీటి సరఫరా ఆగిందని అప్పట్లో పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపట్టారని చివరకు అప్పటి కలెక్టర్ రోనాల్డ్ రోస్ 46 లక్షలతో పైప్ లైన్ పునరుద్ధరించి నీటిని అందించారని గుర్తు చేశారు. 360 కిలోమీటర్ల దూరంలో ఏలూరు నుంచి నీళ్లు తీసుకురావడం కరెక్టా?లేక 25 కిలోమీటర్ల దూరంలో కృష్ణా నది నుంచి సత్యసాయి పథకం ద్వారా నీళ్లు తీసుకురావడం సరైన పద్ధతా అనేది ప్రజలే తేల్చి చెప్పాలని అన్నారు. సత్యసాయి పథకాన్ని పునరుద్ధరించి మక్తల్ ప్రాంత ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు 430 కోట్లతో రామన్ పాడు తరహాలో సంగంబండ నుంచి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసుకొని మక్తల్ నియోజకవర్గంకు పూర్తిస్థాయిలో నారాయణపేట, దేవరకద్రలకు పాక్షికంగా నీటిని అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తామని భరోసా ఇచ్చారు. గతంలోనే ఏలూరు నుంచి నీళ్లు తేవడాన్ని తాను జడ్పిటిసిగా ఉన్నపుడే వ్యతిరేకించానని... సత్య సాయి పథకాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసి ఇప్పుడు తమపై బురద చల్లాలని అనుకోవడం సరికాదని హితవు పలికారు. మక్తల్ ప్రాంత ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యే అయ్యానని మక్తల్ ప్రజలకు సేవ చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని నీటి సమస్యపై శాశ్వత పరిష్కారం దిశగా తన చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ నేతలు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ,చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్ కుమారగుప్తా, బి.గణేష్ కుమార్,బోయ రవికుమార్, గొల్లపల్లి నారాయణ, ఆనంద్ గౌడ్, సాయి ఫైనాన్స్ శీను ,%ఎ%.నాగేందర్, వల్లంపల్లి లక్ష్మణ్ , కావలి తాయప్ప, మహమ్మద్ నూరుద్దీన్, మందుల నరేందర్ ,అబ్దుల్ రెహమాన్, ఫయాజ్, శంషాద్దీన్, గుడెబల్లూర్ నాగరాజ్ ,సాదిక్, వాకిటి శ్యామ్, అఫ్రోజ్, పూజ శివ, సురేష్ కుమార్, కల్లూరి గోవర్ధన్, మిస్కిన్ నాగరాజ్, అశోక్ గౌడ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్గాం నుండి రామగుండం రహదారి బాగు చేయాలి.....

దొంతుల పోచం అధ్యక్షతన జెండా ఎగరవేసి సిపిఎం నాయకులు.....



రామగుండం ,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : అంతర్గాం సిపిఎం శాఖ మహాసభ, మండల కేంద్రంలో దొంతుల పోచం అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఎం జెండా దొంతుల పోచం ఎగరవేశారు. ఇటీవల అనారోగ్యంగా మరణించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.ముత్యంరావు హాజరై ప్రసంగించారు. అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు మూసి వేసిన తర్వాత స్థానికులు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని,యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా మండల కేంద్రంలో పరిశ్రమలు నెలకొల్పాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే నిర్మాణం పూర్తిగ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి అర్హులైన వారికి కేటాయించాలని, అంతర్గాం గ్రామాలను నుండి రామగుండం వెళ్లే ప్రజలకు పెద్ద పేట రైల్వే గేటు ఇబ్బందిగా ఉందని, రైల్వే ఫ్లైఓవర్ ప్రక్క నుండి వెళ్లే దారిలో రోడ్డు నిర్మించని మూలంగా వర్షపు నీరు, గుంతలతో నానా ఇబ్బందులకు గురవుతున్నారనీ రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా ఆదారి నర్సింగరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రామాచారి, ఎ.నరసింగరావు, తూడూరి. శ్రీనివాస్, దొంతుల. పోచం, మార్త.పోచం, కంద .శ్రీనివాస్,శంకర్ పాల్గొన్నారు.

## శరన్నవ రాత్రి ఆహ్వాన పత్రికలు విడుదల



నందలూరు, ,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం దసరా ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు ఎంబలూరు నరసింహస్వామి మాట్లాడుతూ 3 వ తేదీ దీక్ష బంధన అలంకారం,4 వ తేదీ పార్వతీదేవి అలంకారం, 5 వ తేదీ గజలక్ష్మీదేవి అలంకారం, 6 వ తేదీ కృష్ణమూర్తి అలంకారం,7వ తేదీ తోటోత్సవం, మోహిని అలంకారం, 8 వ తేదీ మీనాక్షి దేవి అలంకారం, 9వ తేదీ సరస్వతి దేవి అలంకారం,10వ తేదీ మహిషా సుర మర్దిని దేవి అలంకారం, 11వ తేదీ అన్నపూర్ణాదేవి అలంకారం, 12వ తేదీ సెమీ దర్శనం గ్రామోత్సవం, రాత్రి రాజరాజేశ్వరి దేవి అలంకారం,13 వ తేదీ వసంతోత్సవం రాత్రి ఊంజల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా జరిగిన సీరత్-ఉన్-నబీ జల్సా కార్యక్రమం



రామడుగు ,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : మండలంలంలోనీ వైశ్య భవన్ ఫాంక్షన్ హాల్ లో సీరత్-ఉన్-నబీ జల్సా కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సందేశాలను తెలుపుతూ మానవాళి మనుగడకు అవసరమైన విషయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోముస్లిం కమిటీ సదర్ ఖాజీ రు ఫజ్ ఆఫిజ్ వసీముద్దీన్ జమాతులు ఆఫిజ్ నాయక్ సదర్ జమాతుల్ హాఫీజ్ డాక్టర్ అబ్దుల్ కుదూస్ ఆపిజ్ సయ్యద్ రిజ్వాన్ సాబ్ రామడుగు ఖాజీ ఇమామ్ సహాబ్ అబ్దుల్ మజీద్ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్, బొమ్మర వె ణి తిరుపతి వైస్ ఎంపీపీ గోపాల్ దేశరాజు పల్లి మాజీ సర్పంచ్ కోల రమేష్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి. నాగ శేఖర్ జిల్లా బిజెపి నాయకులు పున్నం శ్రీనివాస్ గౌడ్. సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు జిల్లా కో ఆప్షన్ మాజీ శుక్రుద్దీన్ ఒంటెల మురళి మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి.మైనార్టీ సెల్ మండల అధ్యక్షులుఆఫీస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యు ను స్ సిరాజ్ మాజీ కో ప్షన్ సలావుద్దీన్ రామడుగు మజీద్ కమిటీ సభ్యులు వివిధ కులాల మత పెద్దలు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా పోటీల్లో రామగుండం ఉద్యోగుల ప్రతిభ....



,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : ఒడిస్సా రాష్ట్రం సంబల్పూర్ మహానంది కోల్ ఫీల్డ్ లిమిటెడ్ ఐబి వ్యాలీ ఏరియాలో.. నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్, పవర్ వెయిట్ లిఫ్టింగ్ టోర్నమెంట్ లో రామగుండం-1 ఏరియా కు చెందిన ఉద్యోగులు సత్తా చాటారు. గోదావరిఖని సింగరేణి ఆసుపత్రిలో పనిచేసే,సాయి లత 84 కేజీల పవర్ లిఫ్టింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. సివిల్ డిపార్ట్మెంట్లో ఫిట్టర్ గా పనిచేసే రాజయ్య వెయిట్ లిఫ్టింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. వీ రు రామగుండం సింగరేణి సంస్థలో పనిచేసి, సింగరేణికి గొప్ప పేరు,కీర్తిని సంపాదించి రామగుండం పేరును నిలబెట్టారు.వీరిని పలువురు నాయకులు, అధికారులు వీరిని ప్రశంసించారు.

## రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవ- 2024 కార్యక్రమం....



రామగుండం ,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : రామగుండం పారిశ్రామిక కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా, ఆదివారం మల్కాపూర్ చెరువు, పరిసరాలను పరిశు భ్రం చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్, సూపర్వైజర్ బండారి రవి, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదం పొంచి ఉంది తక్షణ మరమ్మత్తులు చెయ్యండి

సిపియం నాయకులు శేషయ్య



కనిగిరి ,సెప్టెంబర్ 29 (జనం రిపోర్టర్) : కనిగిరి సిఎస్ పురం రోడ్ నందు చాకిరాల వాగుపై 1985 లో బ్రిడ్జి నిర్మించటం జరిగింది.ఇటీవల కాలంలో బ్రిడ్జిపైనున్న రోడ్డుపై భాగంలో అరడుగు లోతున గుంతలు ఏర్పడి ఇనుప సువ్వలు బయటపడినాయని ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తు లు చేయాలనీ సిపియం నాయకులు పీవీ శేషయ్య అధికారులను ఒక ప్రకటనలో కోరారు.ద్విచక్ర వాహనదారులు ఎవరైనా ఈ గుంతలను దగ్గరకు వచ్చేంతవరకు గమనించడం సాధ్యం కాదని పగలైనా రాత్రి అయినా వాహనదారులు ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నదని తెలిపారు.కనుక తక్షణమే ఆర్ అండ్ బి వారు బ్రిడ్జి పైనున్న రోడ్డుకు మరమ్మత్తులు చేసి, గుంతలను పూడ్చలని ఆయన కోరారు

## బొగ్గు గనిలో భారీ పేలుడు 30 మంది మృతి పలువురికి గాయాలు



తూర్పు ఇరాన్ లోని బొగ్గు గనిలో మీథేన్ గ్యాస్ లీకై భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 30 మంది మరణించగా, మరో 17 మంది గాయపడినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 535 మైళ్ల దూరంలో ఉన్న తబాస్ బొగ్గు గనిలో శనివారం అర్ధరాత్రి ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న అధికారులు అత్యవసర సిబ్బందిని ఆ ప్రాంతానికి పంపినట్లు తెలిపారు. శనివారం రాత్రి పేలుడు సంభవించిన సమయంలో దాదాపు 70 మంది అక్కడ పనిచేస్తున్నారని వెల్లడించారు. చమురు ఉత్పత్తి చేసే ఇరాన్‌లో అనేక ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇరాన్ సంవత్సరానికి 3.5 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగిస్తుంది.

### దర్యాప్తునకు ఆదేశం

శనివారం రాత్రి అకస్మాత్తుగా గ్యాస్ లీక్ పేలుడు సంభవించిందని అక్కడి మీడియా తెలిపింది. పేలుడు నేపథ్యంలో గాయపడిన 28 మందిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని స్టేట్ టీవీ తెలిపింది. గనిలో చిక్కుకున్న మరికొంత మందిని వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. ఇదే సమయంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ కోసం న్యూయార్క్ వెళ్లడానికి సిద్ధమైన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ చిక్కుకున్న వారిని రక్షించడానికి, వారి కుటుంబాలకు సహాయం చేయడానికి అన్ని ప్రయత్నాలను చేయాలని ఆదేశించారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

### గతంలో కూడా

ఇరాన్ మైనింగ్ పరిశ్రమకు ఇది మొదటి విపత్తు కాదని చెప్పవచ్చు. ఎందుకంటే 2013లో రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన మైనింగ్ ప్రమాదాల్లో పదకొండు మంది కార్మికులు మరణించారు. 2009లో పలు ఘటనల్లో 20 మంది కార్మికులు చనిపోయారు. 2017లో బొగ్గు గని పేలుడులో 42 మంది మృతి చెందారు. ఈ మరణాలు తరచుగా జరగుతుండటం పట్ల అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేలవమైన భద్రతా ప్రమాణాలు, మైనింగ్ ప్రాంతాలలో అత్యవసర సేవలు లేకపోవడం వల్లనే ఇలా జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇప్పటికైనా భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరుతున్నారు. అనేక ఏళ్లుగా ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని అంటున్నారు.

## పీఎస్‌లో వైఎస్ జగన్‌పై ఫిర్యాదు



తిరుపతి లడ్డూ తయారీలో జంతువుల కోవ్వు వినియోగించినట్లు నిర్ధారణ కావడంతో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు హైకోర్టు న్యాయవాదీ కె.కరుణ్ సాగర్ వెల్లడించారు. గత టీటీడీ పాలక మండలి చైర్మన్‌తోపాటు సభ్యులపై సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో న్యాయవాదీ కె.కరుణ్ సాగర్ మాట్లాడుతూ.. ఆ దేవదేవుడి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల కోవ్వు వినిగియోగించినట్లు నివేదికలు స్పష్టం చేయడంతో తాను తీవ్రంగా కలత చెందినట్లు తెలిపారు.ఇది ఒక విధంగా హిందువుల మనోభావాల మీద జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇది గత ప్రభుత్వ కుట్రలో ఒక భాగమన్నారు. తిరుమలలో శ్రీవారి ప్రసాదంగా అందించే లడ్డూ దైవత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. పవిత్రతోపాటు నాణ్యతలో తిరుమల లడ్డూ ప్రపంచ ప్రసిద్ధి పొందిందని కరుణ్ సాగర్ గుర్తు చేశారు.తిరుమల వెంకన్న లడ్డూ ప్రసాదాన్ని తాను అత్యంత గౌరవిస్తానని తెలిపారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి శతాబ్దాల ఘన చరిత్ర ఉందన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం లేకుండా స్వామి వారి దర్శనం అసంపూర్తిగా ఉంటుందని పోలీసులకు చేసిన ఫిర్యాదులో న్యాయవాది కరుణ్ సాగర్ పేర్కొన్నారు.ఇక తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జంతువుల కోవ్వు వాడినట్లు ఎన్‌డీడీబీ నిర్ధారించడంతో హిందు సేన సమితి అధ్యక్షుడు సూర్జిత్ సింగ్ యాదవ్ స్పందించారు. ఈ అంశంపై శనివారం సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఇదే అంశంపై విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు రామ్ సింగ్ సైతం స్పందించారు. ఈ అంశంపై వెంటనే విచారణ జరిపాలన్నారు. అందులో ఎవరెవరి ప్రమేయం ఉందో వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మీకు ఈ సమస్యలు ఉన్నాయా అయితే గ్రీన్ టీ అస్సలు తాగొద్దు

ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్తుంటారు. మంచి ఆహారం, వ్యాయామం చేస్తూ పుష్టిగా ఉండాలని అంటుంటారు. అందుకే చాలా మంది తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు గ్రీన్ టీ తాగుతుంటారు. గ్రీన్ టీలో అద్భుత గుణాలు ఉండడం వల్ల దాన్ని తాగేందుకు ఆరోగ్య ప్రియులు ఇష్టపడుతుంటారు. అయితే గ్రీన్ టీ ఎక్కువ మ్నోతాదులో సేవించడం మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సూచనల మేరకే దాన్ని తాగాలని చెప్తున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఊబకాయం ఉన్నవారు అతిగా తాగొద్దు..

ఈ రోజుల్లో చాలా మంది ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఈ సమస్య వేధిస్తోంది. అయితే అధిక బరువు నుంచి బయటపడేందుకు చాలా మంది గ్రీన్ టీ తాగుతారు. దీన్ని సేవించడం ద్వారా త్వరగా బరువు తగ్గుతామని వారు భావిస్తారు. అందుకు ఈ పానీయాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. అయితే ఇలాంటి వారు రోజుకు రెండుకు మించి ఎక్కువ కప్పులు తాగితే అనర్థమే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. బరువు నిదానంగా తగ్గేందుకు ప్రయత్నించాలని, గ్రీన్ టీ అతిగా తాగితే కొత్త సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

### కాలేయ సమస్యలు తలెత్తే ప్రమాదం..

గ్రీన్ టీలో అద్భుత గుణాల వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని, చక్కెర వ్యాధి అదుపులో ఉంటుందని చాలా మంది భావిస్తారు. అలాగే శరీరంలోని చెడు కొవ్వును ఇది తగ్గిస్తుందని నమ్ముతుంటారు. దీన్ని వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి కదా అని అతిగా తాగితే మాత్రం ప్రమాదమే అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గ్రీన్ టీ విపరీతంగా సేవిస్తే లివర్ సమస్యలు వస్తాయని చెప్తున్నారు. గ్రీన్ టీలో ఉండే కాటెచిన్స్ ముఖ్యంగా ఎపిగల్లో కాటెచిన్ గాలెట్ కాలేయాన్ని ప్రభావితం చేస్తుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇంతకు ముందే కాలేయ సమస్యలు ఉన్నవారు అస్సలు ఏమాత్రం ఈ పానీయాన్ని సేవించడం మంచిది కాదని సూచిస్తున్నారు. ఇలాంటి వారు పొరపాటున కూడా తాగొద్దని హెచ్చరిస్తున్నారు. ఇతర ఆరోగ్య సమస్యలతో బాధుపడుతున్న వారు సైతం డాక్టర్లను సంప్రదించిన తర్వాతే తాగాలని సూచిస్తున్నారు.ఆరోగ్యం కోసం చాలా మంది ప్రత్యేకమైన డైట్ ఫాలో అవుతారు. అలాగే వ్యాయామాలూ చేస్తుంటారు. అయితే ఏది చేసినా మితంగానే చేయాలని నిపుణులు చెప్తున్నారు. లేకుంటే ఆరోగ్యానికి బదులు అనారోగ్య సమస్యలు తలెత్తి మ్నెత్తానికే తేడా కొట్టే ప్రమాదం ఉందని చెప్తున్నారు.

## కోడిగుడ్లు అధికంగా తినే వారికి హెచ్చరిక ఈ విషయాలు తెలుసుకోకపోతే అంతే



ఇంటర్నెట్ డెస్క్: కోడిగుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. అవి మన శరీరానికి కావాల్సిన పోషకాలు, విటమిన్లు అందించి పుష్టిగా ఉండేందుకు దోహదపడతాయి. ప్రభుత్వాలు కూడా రోజుకు ఒక గుడ్డు తినాలంటూ పెద్దఎత్తున ప్రచారాలు సైతం చేస్తున్నాయి. గుడ్లు తినడం ద్వారా మన శరీరానికి తగినంత ప్రోటీన్ అందుతుంది. అయితే కోడిగుడ్లు మంచిది కదా అని అతిగా తింటే మాత్రం తిప్పలు తప్పవని డైటీషియన్లు హెచ్చరిస్తున్నారు. మన అనారోగ్య సమస్యలు, చేసే పనులను బట్టి తగినన్ని మాత్రమే తినాలని చెప్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆరోగ్యంగా ఉన్న వారు ఎన్ని గుడ్లు తినొచ్చంటే..

సాధారణంగా ఒక పూర్తి గుడ్డును తింటే మన శరీరానికి 13గ్రాముల ప్రోటీన్ అందుతుంది. అలాగే తెల్లసొన మాత్రమే తింటే 6గ్రాముల ప్రోటీన్ అందుతుంది. దీని ద్వారా శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు లభించమే కాకుండా, అనేక వ్యాధుల బారి నుంచి రక్షించబడతాం. అయితే వీటిని అధికంగా తీసుకోవడం ఏ మాత్రం మంచిది కాదని వైద్యులు చెప్తున్నారు. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి వారానికి కేవలం ఏడు నుంచి పది గుడ్లు తినొచ్చని, అంతకు మించి తినొద్దని చెప్తున్నారు.

### శారీరక శ్రమ చేసే వారు ఎన్ని గుడ్లు తినొచ్చంటే..

ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు ఒక గుడ్డు తింటే సరిపోతుంది. అయితే ఇదే సూత్రం వ్యాయామం చేసేవారు, అథ్లెట్‌లకు వర్తించదు. వారు ఎక్కువగా శారీరక శ్రమ చేస్తారు కాబట్టి సాధారణ వ్యక్తుల కంటే వారికి పోషకాహారం అధికంగా అవసరం అవుతుంది. అలాంటి వారు రోజుకు నాలుగు నుంచి ఐదు గుడ్లు వరకూ తినొచ్చని వైద్యులు చెప్తున్నారు. కోడిగుడ్డు మన శరీరంలోని మంచి కొలెస్ట్రాల్‌ను ప్రోత్సహిస్తుంది. అలాగని ఇష్టం వచ్చినన్ని గుడ్లు తినకూడదని చెప్తున్నారు.

# చొరవ చూపండి

**రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించండి**
**మోదీని కోరిన అమెరికా అధ్యక్షుడు బైడెన్**
**భద్రత, సాంకేతికత, ఆర్థిక అంశాలపై ఇరువురు నేతల ద్వైపాక్షిక చర్చలు**
**ఇండో-పసిఫిక్ రీజియన్‌పైనా..**
**భారత్-అమెరికా బంధం దృఢమైనది: బైడెన్**
**రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించాలని మోదీని కోరిన బైడెన్**



రెండేళ్లుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాల్సిన అవసరం ఉందని, దీనికి భారత్ చొరవ చూపాలని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కోరారు. మోదీ-బైడెన్ మధ్య శనివారం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా.. ఇరువురు నేతలు పలు అంశాలపై మాట్లాడారు. బైడెన్ తన స్వస్థలం విల్మింగ్టన్(వాషింగ్టన్‌కు 170 కిలోమీటర్ల దూరం)లో క్వాడ్ నాయకుల భేటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం ఫిలడెల్ఫియా చేరుకున్న భారత ప్రధాని మోదీకి.. భారతీయ-అమెరికన్ల నుంచి ఘన స్వాగతం లభించింది. అక్కడి నుంచి ఆయన నేరుగా విల్మింగ్టన్‌కు చేరుకున్నారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆయనను ఆప్యాయంగా కౌగిలించుకుని, ఆహ్వానించారు. విల్మింగ్టన్‌లో క్వాడ్ నేతల సమావేశానికి ముందు.. మోదీ-బైడెన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని గురించి బైడెన్ ప్రస్తావించారు. యుద్ధాన్ని నిలువరించే అంశంపై భారత్ చొరవ తీసుకోవాలని ఆయన మోదీని కోరారు.ప్రధాని మోదీ కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో తన ఇటీవలి భేటీ గురించి బైడెన్‌కు వివరించారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌లో చైనా చర్యలపైనా ఇరువురు నేతలు చర్చించారని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ వెల్లడించారు. ఇరువురు నేతలు భద్రత, సాంకేతికత, ఆర్థిక అంశాలపై చర్చించినట్లు తెలిపారు. భారత్ కొనుగోలు చేయనున్న 31 ప్రిడేటర్ డ్రోన్లపైనా ఒప్పందాలు కుదిరినట్లు సమాచారం. అంతరిక్ష రంగంలో సహకారం.. ఇతర అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు.మోదీ కూడా తమ ద్వైపాక్షిక చర్చలు భారత పౌరులు, ప్రపంచ మేలు కోసం ఉద్దేశించినవని ఎక్స్‌లో పేర్కొన్నారు. సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు జరిగినట్లు తెలిపారు. కాగా.. ఆదివారం ఉదయం మోదీ న్యూయార్క్ చేరుకుంటారు. అక్కడ లాంగ్ ఐలాండ్‌లో 'మోదీ అండ్ యూఎస్' పేరుతో భారతీయ అమెరికన్లు నాసౌ వెటరన్స్ మెమోరియల్ కొలీజియంలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ కార్యక్రమానికి 14 వేల మంది హాజరవుతారని అంచనా. మోదీ తన అమెరికా పర్యటనలో భాగంగా సోమవారం ఐరాస సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

# మోదీ టార్గెట్‌గా కేజ్రీవాల్ భారీ వ్యూహం..



ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత కేజ్రీవాల్ దేశ రాజకీయాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది. సీఎం పదవికి రాజీనామా తర్వాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఏర్పాటుచేసిన జనతా అదాలత్‌లో తొలిసారి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాత రోజులను గుర్తుచేసుకున్న కేజ్రీవాల్ ప్రజల మధ్య ఉండటం సంతోషంగా ఉందన్నారు. 2011 జన్‌లోక్‌పాల్ బిల్లు కోసం చేపట్టిన ఉద్యమాన్ని గుర్తుచేసుకున్నారు. స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద అవినీతి వ్యతిరేక ఉద్యమం ఏప్రిల్ 4, 2011న జంతర్ మంతర్‌లోనే ప్రారంభమైందన్నారు. అప్పటి ప్రభుత్వం అహంకారంతో తమ మాట వినలేదని, ఎన్నికల్లో చూపిస్తామంటూ సవాల్ విసిరారని తెలిపారు. తాము ఎన్నికల్లో పోటీ చేసి ఢిల్లీలో తొలిసారి ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని కేజ్రీవాల్ తెలిపారు. ఎన్నికల్లో నిజాయితీగా పోరాడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చని అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. గత పదేళ్లుగా తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పదేళ్లుగా నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ తమపైమ కుట్ర పన్ని పార్టీ నేతలను జైల్లో పెట్టించారని ఆరోపించారు.గర్భాశయ క్యాన్సర్ విషయంలో ప్రధాని మోదీ కీలక ప్రకటన.

### మోదీ టార్గెట్‌గా..

అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగం చూస్తే ఆయన ప్రధాని మోదీని టార్గెట్ చేశారనే విషయం స్పష్టమవుతోంది. తనపై ప్రధాని మోదీ కుట్ర చేశారని చెప్పడం దీనిలో భాగంగానే చూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ద్వారా దేశ రాజకీయాల్లోనూ తన సత్తా చాటేందుకు కేజ్రీవాల్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దీనికోసమే సీఎం పదవికి రాజీనామా చేశారనే చర్చ జరుగుతోంది. సీఎంగా ఉంటే ప్రభుత్వ నిర్వహణలో బిజీగా ఉండాల్సి వస్తోంది. పార్టీ వ్యవహారాలను పట్టించుకోవడానికి తక్కువ సమయం ఉంటుంది. ఈ నేపథ్యంలో సీఎంగా రాజీనామా చేస్తే పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయించడంతో పాటు.. ప్రజల్లో ఎక్కువగా ఉండొచ్చనే ఆలోచనతోనే కేజ్రీవాల్ ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ఆయన పాదయాత్రను నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ ఎన్నికల తర్వాత దేశ వ్యాప్తంగా కేజ్రీవాల్ ఓ భారీ యాత్రను చేపట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ వైఫల్యాలను లేవనెత్తడంతో పాటు.. బీజేపీ వ్యతిరేకులను ఐక్యం చేసేందుకు కేజ్రీవాల్ ఓ భారీ వ్యూహం రూపొందించారనే చర్చ జరుగుతోంది. జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సభను తొలి అడుగుగా పేర్కొంటున్నారు.నూతన వైమానిక దళాధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్.

### బీజేపీపై వ్యతిరేకత నేపథ్యంలో..

దేశ వ్యాప్తంగా బీజేపీపై వ్యతిరేకత పెరుగుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో..

# 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి కేటీఆర్ ఏం చేయబోతున్నారు





బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. తనతో పాటు 20 మంది పార్టీ ఎమ్మెల్యేలు, పలువురు కీలక నేతలను కూడా కేటీఆర్ తీసుకెళ్తున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి వీరంతా హస్తినకు బయల్దేరి వెళ్లనున్నారు. కేటీఆర్ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి వెళ్తున్నారు సరే.. మిగిలిన 20 మంది ఎమ్మెల్యేలు ఎందుకు..? ఢిల్లీ వేదికగా ఏం చేయబోతున్నారు..? అనేదానిపై పార్టీ శ్రేణుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏదైనా కీలక పరిణామం ఏమైనా జరుగుతుందా..? లేకుంటే మరేమైనా ఉంటుందా..? అని గులాబీ నేతలు గుసగుసలాడుకుంటున్న పరిస్థితి.దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (%మీజ ఖుజఖ్మ్హు%) ఇరుక్కుని.. అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టు, రౌస్ అవెన్యూ కోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించినప్పటికీ అన్ని చోట్లా ఎదురు దెబ్బలే తగిలాయి. మరోవైపు.. చెల్లిని జైలు నుంచి బయటికి తీసుకురావడానికి కేటీఆర్ చేయని ప్రయత్నం లేదు. అయినప్పటికీ ఏదీ వర్కవుట్ కావట్లేదు. ఆగస్టు-27న సుప్రీంకోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన బృందంతో ఢిల్లీకి పయనమవుతున్నారు. ఈసారి తప్పకుండా బెయిల్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది బీఆర్ఎస్. ఎందుకంటే లిక్కర్ స్కామ్‌లో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాలకు బెయిల్ రావడంతో.. గులాబీ శ్రేణుల్లో ఆశలు చిగురించాయి. కాగా.. జులై-01న కవితకు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించగా.. సుప్రీంకోర్టు తలుపు తట్టారు కవిత. పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆగస్టు-27వ తేదీకి తుది తీర్పు వాయిదా వేయడం జరిగింది. కచ్చితంగా కవితకు బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ ఆశిస్తోంది.

### కేటీఆర్ ఏం చేయబోతున్నారు..?

కవితకు బెయిల్ రాని పక్షంలో ఎమ్మెల్యేలతో కలిసి.. కేటీఆర్ ఢిల్లీ వేదికగా ధర్నా చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అందుకే తనతో పాటు 20 మంది ఎమ్మెల్యేలను హస్తినకు తీసుకెళ్తున్నారని చర్చ జరుగుతోంది. ఎందుకంటే.. లిక్కర్ స్కామ్ కేసులో పలువురు అప్రూవర్లుగా మారగా.. మరికొందరికి బెయిల్ వచ్చింది. కవిత మాత్రం మార్చి-15న అరెస్టయ్యి నాటి నుంచి తీహార్ జైల్లోనే ఉన్నారు. రేపు ఒకవేళ బెయిల్ రాని పక్షంలో.. అందరికీ బెయిల్ ఇచ్చి.. కవితకు మాత్రమే ఎందుకు ఇవ్వట్లేదు..? ఎందుకీ వైఖరి..? అని సీబీఐ, ఈడీ తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ధర్నాకు దిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు.. కవిత అనారోగ్యం కూడా ఉండటంతో బెయిల్ ఇవ్వొచ్చని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

# తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామం మళ్లీ టీడీపీలోకి కీలక నేత!



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. తెలుగుదేశం పుట్టి, పెరిగిన గడ్డ తెలంగాణ కావడంతో పార్టీని బలోపేతం చేయడంతో పాటు అధికారంలోకి రావడమే నెక్ట్స్ టార్గెట్‌గా సీబీఎన్ దూసుకెళ్తున్నారు..! ఈ క్రమంలోనే ప్రతి 15 రోజులకోసారి ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నేతలు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఓ వైపు పార్టీ బలోపేతానికి వ్యూహ రచన చేస్తూనే.. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు బాబు. ఆ మధ్య సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పసుపు కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారనే చర్చ పెద్ద ఎత్తున నడిచిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియట్లేదు కానీ.. తాజాగా ఓ సీనియర్ నేత, మాజీ మంత్రి సైకిలెక్కడానికి సర్వం సిద్ధం చేసుకున్నారనే చర్చ తెలంగాణ రాజకీయాల్లో గట్టిగా నడుస్తోంది.

### ఇదిగో.. ఈయనే!

టీడీపీలో చేరడానికి సిద్ధంగా ఉన్న సీనియర్ మరెవరో కాదండోయ్ బాబు మోహన్ (%ధీుఎబ వీశీష్మ్హుఅ%). సినిమాల్లో, రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. కొద్దిరోజులుగా రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. అభిమానులు, అనుచరుల కోరిక మేరకు మళ్లీ యాక్టివ్ కావాలని.. అది కూడా తనకు రాజకీయ భవిష్యత్తు ఇచ్చిన తెలుగుదేశంలో చేరి సత్తా చూపించడానికి సిద్ధమవుతున్నారట. ఈ క్రమంలోనే ఆదివారం



నాడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు విచ్చేసిన నారా చంద్రబాబును బాబు మోహన్ కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినప్పుడు, టీడీపీలో ఉన్నప్పుడున్న రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకుని ఆయన చాలా ఎమోషనల్ అయ్యారట. అన్నీ అనుకున్నట్లు జరిగితే అతి త్వరలోనే బాబు సమక్షంలోనే పసుపు కండువా కప్పుకుంటారని తెలియవచ్చింది. అధినేత ఈసారి ట్రస్ట్ భవన్‌కు వచ్చే సమయానికి పార్టీలో చేరికకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారనే చర్చ కూడా నడుస్తోంది. ఇదే విషయాన్ని బాబు మోహన్ అనుచరులు, వీరాభిమానులు సైతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. ఇదే జరిగితే ఊహించని పరిణామమే.

### టీడీపీతోనే మొదలై..!

ఉమ్మడి ఖమ్మం జిల్లా బీరోలులో జన్మించిన బాబు మోహన్.. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే సినిమాలపై ఉన్న ఆసక్తితో రాజీనామా చేసి హైదరాబాద్‌కు వచ్చేశారు. 'ఈప్రశ్నకు బదులేదీ'లో తొలిసారి నటించి ఔరా అనిపించారు. ఆ తర్వాత 'మామగారు' చిత్రంలో యాచకుడి పాత్రలో హాస్యనటుడిగా నటించి మెప్పించి.. మంచి పేరు, గుర్తింపు తెచ్చుకున్నారు. ఇక ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది.. వరుస అవకాశాలతో స్టార్ కమెడియన్ అయ్యారు. చిన్నప్పట్నుంచీ నందమూరి తారకరామారావు (%చీ=%)కు వీరాభిమాని అయిన బాబు మోహన్.. టీడీపీతో రాజకీయ అరంగేట్రం చేశారు. తొలిసారి మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అంతేకాదు.. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కూడా పదవి దక్కించుకున్నారు. ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీచేసిన దామోదర్ రాజనర్సింహ చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పుడున్న రాజకీయ పరిస్థితుల రీత్యా.. టీడీపీకి గుడ్ బై చెప్పి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2014లో ఇదే ఆందోల్ నుంచి పోటీచేసి రాజనర్సింహపై 3,291 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

### అటు తిరిగి.. ఇటు తిరిగి!

2018 ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్ ఇవ్వకపోయే సరికి కారు దిగేసి కాషాయ పార్టీలో చేరిపోయారు. బీజేపీ తరఫున ఆందోల్ నుంచి పోటీచేసి బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ చేతిలో ఘోరంగా ఓడిపోయారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. మూడో స్థానానికి అది కూడా 2,404 ఓట్లకే పరిమితం కావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఆ తర్వాత బీజేపీ హైకమాండ్‌తో పడకపోవడం, 2023 ఎన్నికల్లో టికెట్ ఇవ్వకపోవడంతో 2023 ఫిబ్రవరి-07న పార్టీకి రాజీనామా చేసి.. మరోవైపు పార్టీలో చేరికలపైనా దృష్టి పెట్టారు బాబు. ఆ మధ్య సిట్టింగ్ ఎమ్మెల్యేలు సైతం పసుపు కండువా కప్పుకోవడానికి సిద్ధమవుతున్నారనే చర్చ పెద్ద ఎత్తున నడిచిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. మార్చి-04న కేఏపాల్



సమక్షంలో ప్రజాశాంతి పార్టీలో చేరారు. కొద్దిరోజులు పార్టీ తరఫున హడావుడి చేసిన బాబు మోహన్ ఆ తర్వాత అడ్రస్ లేకుండా పోయి.. ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ప్రత్యక్షమయ్యారు. చూశారుగా.. అటు టీడీపీతో మొదలై బీఆర్ఎస్, బీజేపీ, ప్రజాశాంతి పార్టీల మీదుగా తిరిగి తెలుగుదేశంలోకే వచ్చి చేరుకోబోతున్నారన్న మాట. ఒకవేళ ఈ చేరిక నిజమైతే ఈయనకు ఏమైనా కీలక పదవి దక్కే అవకాశం ఉందా..? లేదా అనేది చూడాలి మరి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com